


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 25, పేజీలు - 08

మంగళవారం, మే 21, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కవిత బ్యాడ్‌లక్ కంటిన్యూ

- కస్టడీ మరోసారి పొడిగింపు
- ఇప్పట్లో బయటకు రానట్లేనా.?




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో అరెస్ట్ అయి కస్టడీలో భాగంగా ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న ఆమెకు మరోసారి జ్యుడీషియల్ కస్టడీని పొడిగించారు. సోమవారంతో ఆమె కస్టడీ ముగియగా, ఆమెను సీబీఐ అధికారులు తీహార్ జైలు నుంచే

6లో ▶

## కాంగ్రెస్ సర్కార్ హామీలు అమలు చేయగలదా.?

### - సీఎం రేవంత్ నెరవేర్చగలడా.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేయడంతోపాటు 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టో విడుదల చేసింది. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సౌకర్యం కల్పించారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచారు. తర్వాత 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అమలు ప్రారంభించారు. అయితే అర్హులు చాలా మంది ఈపథకాలకు నోచుకోవడం లేదు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకురూ.2500 ఆర్థికసాయం, పింఛన్ల పెంపు, రైతు భరోసా పెంపు, ధాన్యానికి రూ.500 బోనస్, రైతుల పంట రుణాల మాఫీ, విద్యార్థులకు స్కూటీలు, స్టూడెంట్ రుణ కార్డులు, అర్హులకు కొత్త రేషన్ కార్డులు, మండలానికో మోడల్ పాఠశాల ఏర్పాటు ఇలా అనేక కీలక హామీలు పెండింగ్‌లో ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కోడ్ సాకుతో వీటి అమలు వాయిదా వేసింది రేవంత్ సర్కార్.

#### - ఆదిలోనే ఆర్థిక కష్టాలు..

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌కు ఆదిలోనే ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. పౌరసరఫరాల శాఖకు రూ.52,067.03 కోట్ల అప్పులు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ రుణాలపై వడ్డీ కారణంగానే ప్రతీనెల రూ.3,645.25 కోట్లు నష్టపోతున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మొన్నటి వరకు లోక్‌సభ ఎన్నికల బిజీలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు పాలనపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలో పంట రుణాల మాఫీపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ఆగస్టు 15 నాటికి రుణమాఫీకి అవసరమైన రూ.30 వేల కోట్లు సమీకరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. కోడ్ కారణంగా ఇప్పటికే రూ.10 వేల కోట్లు రాష్ట్ర ఖజానాలో ఉన్నట్లు సమాచారం. భూముల విలువల పెంపు, భూముల అమ్మకం, ఇతర ఆదాయ మార్గాలతో మిగతా రూ.20 కోట్లు సేకరించే ఆలోచనలో రేవంత్ సర్కార్ ఉంది. ఈమేరకు అన్ని శాఖలతో సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

#### అంత ఈజీ కాదు..

పంట రుణాలు మాఫీ చేయడంతోపాటు ఆరు గ్యారంటీల్లోని మహిళలకు రూ.2,500 ఆర్థికసాయం, పెన్షన్ల పెంపు, విద్యార్థినులకు స్కూటీలు ఆర్థిక భారంతో కూడుకున్నవే.

ప్రస్తుతం ప్రభుత్వ ఖజానా దృష్ట్యా హామీలు అమలు చేయడం అంత ఈజీ కాదని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ ఇప్పటికి నాలుగే అమలు చేస్తున్నారు. మిగతా వాటిని అమలు చేయడంతోపాటు రుణమాఫీ చేయడానికి నిధులు లేవు. ఇప్పటికే రైతుబంధు చెల్లింపులో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

6లో ▶

## త్వరలో మంచి రోజులు, మోదీ ఇంటికి వెళ్లే రోజులు వచ్చాయి

- ఢిల్లీలోని గాంధీ నగర్‌లో భార్యతో కలిసి కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న కేజ్రీవాల్
- తాను జైల్లో ఉన్నప్పుడు అన్నీ తానే చూసుకుందంటూ ఝాన్సీరాణితో పోల్చిన ఢిల్లీ సీఎం
- జూన్ 4న ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని విశ్వాసం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) త్వరలో 'మంచి రోజులు వస్తున్నాయి, మోదీజీ ఇంటికి వెళ్లే రోజులు వచ్చాయ'ని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. సోమవారం తన భార్య సునీతా కేజ్రీవాల్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తాను జైల్లో ఉన్నప్పుడు ప్రచార బాధ్యతలు భుజానికెత్తుకున్నదని చెబుతూ ఆమెను ఝాన్సీరాణిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో ప్రధాని మోదీ సారథ్యంలోని ఎన్డీయేకు భంగపాటు తప్పదన్నారు. జూన్ 4న కేంద్రంలో విపక్ష ఇండియా కూటమి అధికారం చేపడుతుందని, అందులో ఆమ్ ఆద్మీ భాగస్వామ్య పార్టీగా ఉంటుందని

6లో ▶

## ధాన్యానికి రూ.500 బోనస్

### - తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

- దాదాపు నాలుగు గంటల పాటు జరిగిన కేబినెట్ భేటీలో కీలక అంశాలపై చర్చ
- ధాన్యం కొనుగోలు బాధ్యతను కలెక్టర్లకు అప్పగిస్తూ నిర్ణయం
- సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ వినిపించింది. ధాన్యం కొనుగోళ్ల వేగవంతం, తడిచిన ధాన్యానికి మద్దతు ధర, ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వటం లాంటి అంశాలపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సోమవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సుదీర్ఘంగా కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. ముఖ్యంగా రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కేబినెట్ నిర్ణయించినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ధాన్యం కొనుగోళ్లు జరిగేలా కలెక్టర్లు బాధ్యత

6లో ▶

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బంగాళాఖాతంలో ఈ నెల 22న అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ విభాగం తెలిపింది. ఇది ఈశాన్య దిశగా పయనించి ఈ నెల 24 నాటికి వాయుగుండంగా బలపడనుందని అధికారులు చెప్పారు. అయితే, వాయుగుండ దిశపై 2, 3 రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని జిల్లాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొంది. మరోవైపు, నైరుతి రుతుపవనాలు ఆదివారం దేశంలోని నికోబార్ దీవులకు చేరుకున్నాయని.. ఈ నెల 31 నాటికి కేరళలో ప్రవేశిస్తాయని అంచనా వేసింది.

6లో ▶

## ఏపీలో పోలింగ్ అల్లర్లపై సిట్ నివేదిక

### - డీజీపీకి 150 పేజీల నివేదిక అందించిన సిట్ - పల్నాడు జిల్లాలోనే ఎక్కువ హింస, కేసులు

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఇటీవల జరిగిన ఎన్నికలకు ముందు, అనంతరం చెలరేగిన హింసపై సిట్ ప్రాథమిక నివేదిక సిద్ధం చేసింది. ఈ నివేదికను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ అందజేశారు.

ఎన్నికల సమయంలో పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో పలుచోట్ల హింసాత్మక ఘటనలు జరిగాయి.

దీనిపై విచారణ చేపట్టాలని వినీత్ బ్రిజ్‌లాల్ ఆధ్వర్యంలో 13 మందితో సిట్ బృందాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. అల్లర్లు, హింస చెలరేగిన పల్నాడు, మాచర్ల, తాడిపత్రి, తిరుపతి, మరికొన్ని ప్రాంతాల్లో సిట్ బృందాలు రెండు రోజులపాటు పర్యటించాయి. స్థానికులు, నేతలతో పాటు పోలీసులను విచారించి పలు వివరాలు సేకరించి ప్రాథమిక నివేదిక రూపొందించారు. సోమవారం నాడు ఏపీ డీజీపీ ఆఫీసుకు వెళ్లిన సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ అల్లర్లపై సిట్ ప్రాథమిక నివేదికను డీజీపీకి అందజేశారు.



#### ఎన్నికల రోజు 33 హింసాత్మక ఘటనలు

రాష్ట్రంలో ఎన్నికల సమయంలో హింసపై ప్రాథమిక నివేదికను డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు సిట్ అందించింది. ఎన్నికల రోజు 33 హింసాత్మక ఘటనలు జరిగినట్లు ప్రత్యేక విచారణ బృందం గుర్తించింది. అల్లర్లపై ఈసీ ఏర్పాటు చేసిన సిట్ టీమ్ అధికారులు 2 రోజులపాటు విచారణ చేపట్టారు. హింసాత్మక ఘటనలపై నమోదైన ఎఫ్ఐఆర్లను సిట్ టీమ్ పరిశీలించింది.

సోమవారం దర్యాప్తు నివేదిక సమర్పించాల్సి ఉండటంతో.. ఆదివారం అర్ధరాత్రి వరకు సిట్ దర్యాప్తు కొనసాగింది. రెండు రోజులపాటు తాము సేకరించి వివరాలను సిట్ అధికారులు ప్రాథమిక నివేదికను రూపొందించి డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకి అందించారు.

6లో ▶

## బెంగళూరులో రేవ్ పార్టీ భగ్నం

- పాల్గొన్న మోడల్స్, టీవీ నటులు
- అందులో ఏపీ ఎమ్మెల్యే కారు



6లో ▶

## జగన్ 151 ప్లస్ ధీమా వెనుక ఆ రిపోర్ట్స్ కీలకం.?

### - కానీ అక్కడే బిగ్ ట్విస్ట్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో అధికారం దక్కేదెవరికి. సీఎం జగన్ 2019 కంటే ఎక్కువ సీట్లతో అధికారంలోకి వస్తామంటూ ధీమా వ్యక్తం చేసారు. అసలు హోరా హోరీగా సాగిన ఎన్నికల సమరంలో ఇది సాధ్యమేనా అనే చర్చ రాజకీయంగా మొదలైంది. అయితే జగన్ ఈ ప్రకటనకు ముందు చేసిన కసరత్తు సేకరించిన సమాచారం నివేదికల సారాంశం ఆసక్తి కరంగా కనిపిస్తోంది. కానీ, ఇక్కడే మరో ట్విస్ట్ ఉంది. దీంతో అసలు ఫలితాల పైన మరింత ఉత్కంఠ పెరుగుతోంది.

#### జగన్ అంచనాలతో

ఏపీలో ఈ నెల 13న పోలింగ్ జరిగింది. ఆ తరువాత మూడు రోజులకు జగన్ ఐ ప్యాక్ టీంతో సమావేశమయ్యారు. తొలి సారి ఎన్నికల తీరు పైన స్పందించారు. ఊహించని ప్రకటన చేసారు. 2019లో సాధించిన151 అసెంబ్లీ,22 ఎంపీ స్థానాల కంటే ఎక్కువ సీట్లు

6లో ▶

## 200 కోట్లకు కుచ్చుటోపీ



- వెలుగులోకి మరో భారీ మోసం
- 200 కోట్లతో గాయబ్
- బ్యాంక్ మేనేజర్‌దే కీలక పాత్ర

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఇప్పటికే పెద్ద పెద్ద కుంభకోణాలు బయటపడుతుంటే ఇప్పుడు తాజాగా హైదరాబాద్‌లో మరో కుంభకోణం వెలుగుచూసింది. ఇందులో ఏకంగా 200 కోట్లతో నిందితులు గాయబ్ అయినట్టు తెలుస్తోంది. కష్టపడి సంపాధించిన డబ్బులో పదో పరకో దాచుకోవాలనుకున్న సామాన్యులకే లక్ష్యంగా చేసుకుని అధిక వడ్డీల ఆశజూపి డిపాజిట్లు చేపించుకుని నిలువునా ముంచేసి బోర్డు తిప్పేసింది, ఓ ప్రైవేట్ ఫైనాన్స్

6లో ▶



## గోల్డ్ మెడలిస్ట్ ఒక వైపు, బ్లాక్ మెయిలర్ మరో వైపు

### - నిర్ణయం ప్రజలదేనన్న కేటీఆర్

**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** వరంగల్ - నల్గొండ - ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గోల్డ్ మెడలిస్ట్, బిట్స్ పిలానీ స్టూడెంట్ రాకేష్ రెడ్డి బరిలోకి దిగుతున్నారని, మరో వైపు కాంగ్రెస్ నుంచి బ్లాక్ మెయిలర్, 56 కేసులు ఉన్న వ్యక్తి పోటీ చేస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఎవరిని ఎన్నుకోవాలన్నది ప్రజల నిర్ణయమేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందులో సోమవారం నిర్వహించిన పార్టీ సన్నాహాక సమావేశంలో కేటీఆర్ పాల్గొని

6లో ▶

## ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మృతి

### - కీలక నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వం

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ ప్రెసిడెంట్ ఇబ్రహీం రైసీ దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటనపై ప్రపంచ దేశాలు స్పందించాయి. ఇబ్రహీం రైసీ మృతి పట్ల వివిధ దేశాల అధినేతలు స్పందించారు. ఈ ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. ఇబ్రహీం రైసీ మరణంతో ఆయన గౌరవార్థం భారత్‌లో సంతాప దినం పాటించాలని

6లో ▶



# ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూళ్లకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్ రిమాండ్ కి తరలింపు

**- ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని అమాయక ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**- నిరుద్యోగ యువత దళారులను నమ్మి మోసపోవద్దు**

**: సిరిసిల్ల ఇంచార్జ్ డిఎస్పీ నాగేంద్రాచారి**



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** కష్టపడి చదువుకొని ప్రభుత్వ నోటిఫికేషన్ల నియమావళి ప్రకారం అర్హతలు సాధించి ఉద్యోగాలు సాధించాలని, దళారులను నమ్మి మోసపోతున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామానికి చెందిన ర్యాగటి మల్లయ్య అనే వ్యక్తి 2018 సంవత్సరంలో నర్సక్కపేట గ్రామానికి చెందిన కొత్త లింగ రెడ్డి, బొల్లా రాము, తిప్పారవేని చంద్రశేఖర్, దారం శ్రీనివాస్ అనే వ్యక్తులను హుస్నాబాద్ చెందిన ( ప్రస్తుతం సిరిసిల్ల పట్టణం) కారునాథం శివకృష్ణ అనే వ్యక్తి పరిచయ చేయగా, కారునాథం శివకృష్ణ అనే వ్యక్తి డబ్బులు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తాడని, వారికి నమ్మబలికి వారి వద్ద నుండి 2023 సంవత్సరంలో పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, సింగరేణి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసి వారి వద్ద నుండి 6,50,000/- రూపాయలు తీసుకొని తప్పించుకొని తిరుగుతుండగా శివకృష్ణను సోమవారం రోజున ఉదయం 11:00 గంటలకు ఇల్లంతకుంట బస్టాండ్ వద్ద అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని యువతను తప్పుదోవ పట్టించి, వారి వద్ద నుండి భారీ మొత్తంలో నగదును వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారి పై కఠిన చర్యలు తీసుకుంటాం. కష్టపడి చదువుకొని ప్రభుత్వ నోటిఫికేషన్ల నియమావళి ప్రకారం అర్హతలు సాధించి ఉద్యోగాలు సాధించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ,అలాంటి వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నరు.

# పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయాలి

**- అమ్మ ఆదర్శ పాఠశాల కింద మరమ్మతు పనులపై సమీక్షలో కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల( ప్రశ్న న్యూస్)** అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఆయా స్కూళ్లలో మరమ్మతు పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేయాల్సిన మరమ్మతు పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసీ హాలులో జిల్లాలోని ఈఈలు, ఎంపీడీఓలు, ఏఈలతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్కూళ్ళలో నీటి సరఫరా, విద్యుత్ పరికరాల ఏర్పాటు, మరుగుదోడ్ల మరమ్మతు, నీటి సదుపాయం, పాఠశాలల ఆవరణలో మరమ్మతు తదితర పనులపై ఆయా మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఎన్ని స్కూళ్ళలో పనులు మొదలు పెట్టారు, ఎన్ని పూర్తి అయ్యాయో చర్చించారు. పనులు నాణ్యతతో చేయించాలని, ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు గడువులోగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేష్ కుమార్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అనిత సింగనాథ్, డీపీఓ వీర బుచ్చయ్య, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోపులాపూర్ హత్య కేసులో నిందితులు అరెస్ట్



**ధర్మపురి(ప్రశ్న న్యూస్)** ఈ నెల 16న అర్ధరాత్రి 11.30 గంటలకు గోపులాపూర్ గ్రామానికి చెందిన బుర్ర నవీన్, జగిత్యాలకు చెందిన అతని స్నేహితులు జికూరి పవన్, మొగిలిపాల రాజేందర్, బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం, మనోజ్, చింతల శేషు,చొప్పరి అజయ్ అనే ఆరుగురు అదే గ్రామానికి చెందిన దీటి శ్రీనివాస్,అతని బాబాయ్ కొడుకు దీటి మహేష్ లను ఇంటి కొనుగోలు విషయంలో పాత గొడవలు మనసులో పెట్టుకొని ఇనుప పైపులు,కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేయగా శ్రీనివాస్ అక్కడే చనిపోయాడు, తీవ్రంగా గాయపడిన మహేష్ ను అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. దీనిపై బుగ్గారం పోలీస్ స్టేషన్లో శ్రీనివాస్ అక్క అటికేటి మమత ఫిర్యాదు మేరకు బుగ్గారం ఎస్సై ఎం.శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేయడం జరిగింది.

## కేసు దర్యాప్తు లో భాగంగా వివరాలు..

గోపులాపూర్ గ్రామంలో దీటి తార,ఆమె కుమారుడు శ్రీనివాస్ లు 2018 సంవత్సరంలో తార తన బంధువు నాగుల అంజయ్య అతని కుమారుడు రాజేష్ వద్ద ఇప్పుడు వాళ్లు ఉంటున్న ఇంటిని కొన్నారు. కానీ ఇదే ఇంటిని 2017 సంవత్సరంలో అంజయ్య తమకు అమ్మాడని తార ఇంటి పక్కనే ఉన్నటువంటి బుర్ర లక్ష్మి, ఆమె కొడుకులు నాగరాజు,నవీన్ లు కోర్టును ఆశ్రయించడం జరిగింది. 2023 లో కోర్టు ఆ సివిల్ కేసును కొట్టివేసింది. అప్పటినుండి ఆ రెండు కుటుంబాల మధ్య విభేదాలు ఉన్నాయి.ఈ నెల 12న జగిత్యాల లో ఉంటున్న బుర్ర లక్ష్మి, నాగరాజు, వెంకటమ్మ, పూజ,నవీన్ లు ఎల్లమ్మ పట్నాల గురించి గోపులాపూర్ గ్రామంలోని తమ ఇంటికి వచ్చి ఉంటున్నారు. ఈ నెల 16న రాత్రి వారి ఇంటి పక్కన ఉన్న దీటి తార, కొడుకు శ్రీనివాస్,దీటి మహేష్ లు దారిలో మంచం వేసుకొని తమకు అడ్డంగా పెట్టారని గొడవ జరిగింది. అట్టి గొడవ అనంతరం బుర్ర నవీన్ తమ ఇంటి పక్కన ఉన్న దీటి శ్రీనివాస్,అతనికి సహకరిస్తున్న దేటి మహేష్ లను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని అదే రోజు రాత్రి తమ స్నేహితులైన జికూరి పవన్, మొగిలిపాల రాజేందర్, బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం అలియాస్ మనోజ్, చింతల శేషు,చొప్పరి అజయ్ లను జగిత్యాల నుండి పిలిపించుకొని వారికి తమ గొడవ విషయం చెప్పి ఎలాగైనా శ్రీనివాసును, మహేష్ ను చంపాలని ఉద్దేశంతో వారు ఇంటి వద్ద ఉన్నది చూసి పై వారందరూ ఆ ఇంటికి వెళ్లి ఇనుప రాడ్లు కర్రలతో దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి చుట్టుపక్కల వారు రాగా అక్కడి నుండి తమ వాహనాల్లో పారిపోయారు.దీటి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందగా, మహేష్ వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ చనిపోయాడు. బుగ్గారం ఎక్స్ రోడ్ లో వాహనాల తనిఖీ చేస్తుండగా పై నిందితులు తమ వాహనాలలో వెళుతుండగా పట్టుకొని వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన ఇనుప పైపులు, కర్రలు, ఒక కారు,మోటార్ సైకిళ్లు (2) సెల్ ఫోన్స్ (7) స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి గొడవకు కారణమైన బుర్ర లక్ష్మి, నాగరాజు, వెంకటమ్మ,పూజ లపై కూడా చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయి.

# ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**ఐకేపీ సెంటర్ ని సందర్శించిన ఎమ్మెల్సీ**



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** ఐకెపి సెంటర్లకు ధాన్యం తరలించిన రైతుల ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు జరపాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట్ గ్రామంలోని ఐకేపీ సెంటర్ సోమవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కొనుగోలు వేగవంతం చేసి ఈ నెల 23 తేది లోపు ఐకేపీ సెంటర్లలో వడ్లు లేకుండా ప్రభుత్వం కొనుగోలు పూర్తి చెయ్యాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ వెంట నాయకులు, రైతులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం




**జగిత్యాల(ప్రశ్నా న్యూస్)** జగిత్యాల జిల్లాలో వివిధ రంగాలలో ఆవిష్కరణ, సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి, సైన్స్, టెక్నాలజీ మరియు ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన 6 నుండి 18 ఏళ్ళ బాలబాలికలకు 2024-25 యేడాది గాను ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు జిల్లా సంక్షేమ అధికారి బి. వాణిశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దరఖాస్తులను 31 జూలై 2024 లోపు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా మరిన్ని వివరాలకు బాల రక్షా భవన్, బచ్పన్ స్కూల్ ప్రక్కన కానీ లేదా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్ 7, కొత్త కలెక్టర్ కార్యలయం, జగిత్యాల నందు సంప్రదించగలరని ఇతర వివరాలకు 9885497287 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం



**కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద రూ. 725 కోట్లు నిధులను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు, సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డిల అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు 33వ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తూ వస్తున్నారని, దీంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై, రేవంత్ రెడ్డిపై ఒక మంచి నమ్మకం ఏర్పడిందని లక్ష్మణ్ తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన పూర్తిగా అవినీతి మయంగా మారిందని, ఇక ప్రజలు బీఆర్ఎస్ పార్టీని నమ్మరని లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 31, 32 డివిజన్ల అధ్యక్షులు పితాని శ్రీనివాస్, పి. ప్రభాకర్ రెడ్డి, 32, 33 డివిజన్ల ఉపాధ్యక్షులు రాజు, బాలకృష్ణ, మైనార్టీ అధ్యక్షులు ఎండి. అంజద్, బాలకృష్ణ, ఆటో శ్రీను, రామకృష్ణ, చిరంజీవి, కిషోర్, సరిత రెడ్డి, సునీల్, శేషు పంతులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**టిపిసిసి ఎస్టీసెల్ స్టేట్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్ డిమాండ్**



**భద్రాచలం(ప్రశ్న న్యూస్ )** భద్రాచలం కేంద్రంగా గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇంటర్ లో గిరిజన గురుకుల మహిళ కళాశాల ఉందని, డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఇంటర్ ఇక్కడ చదివిన పిల్లలంతా సుదూర ప్రాంతాలకు వెళ్లి చదవాల్సిన గత్యంతరం ఏర్పడిందని తెలిపారు. దానివల్ల దూర, ఆర్థిక భారం పెరిగి పిల్లలు ఇంటర్ తోనే చదువు ఆపేస్తున్నారని వెల్లడించారు. వ్యవసాయ కూలీలుగా మారాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో భద్రాచలంలో మహిళా గిరిజన డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా డిగ్రీ కళాశాల అనేది ప్రతి ఎన్నికల సందర్భంగా నినాదంగానే మిగిలింది అన్నారు. ఇకనైనా మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సంబంధించి ఉన్నతాధికారులు చొరవ చూపాలని ఇందుకు సంబంధించిన నివేదికలు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని ఆయన కోరారు. ఈ విషయమై త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు పేర్కొన్నారు

# కలుషిత నీరు త్రాగి అస్వస్థత

**అదోని** కర్నూలు జిల్లా ఆదోని మండలం ఇస్వి గ్రామంలో కలుషిత నీరు తో 30 మందికి పైగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. గ్రామంలో గత వారం రోజుల నుంచి త్రాగునీరు ఎర్ర రంగుతో వస్తున్నాయంట గ్రామస్తులు తెలిపారు.. కలుషిత నీరు తాగి వాంతులు విరోచనాలతో 30 మందికి పైగా ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు గ్రామస్తులు వాపోయారు. అతిసార తో 30 మందికి పైగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# జేసీ రానున్నట్లు సమాచారంతో పోలీసుల తనిఖీలు

**తాడిపత్రి** హైదరాబాద్ నుంచి తాడిపత్రి పట్టణానికి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి రానున్నట్లు తెల్లవారు జామున పోలీసులకు సమాచారం రావడంతో డిఐజీ షిమోన్షీ వాజ్ పేయ్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ గౌతమిశాలి ప్రధాన రహదారులలో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా గుత్తి, అనంతపురం, నంద్యాల, కడప రహదారులలో చెక్ పోస్ట్ నిర్వహించి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తాం

**ఖమ్మం** ఖమ్మం రూరల్ మండల పర్యటన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గోన్నారు.మంత్రి మాట్లాడుతూ మీ అందరి దీవెనలతో ఎమ్మెల్యేగా గెలిచినా. తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నాం. ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం. గ్రామంలో ఉన్న పాఠశాల,రోడ్లు,కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తాం. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తాం. పాలేరు నియోజకవర్గం నా సొంత ఇల్లు. ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయి. అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తా. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత నాది. భవిష్యత్ లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా నాకు తెలియచేయండి. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకు గా పనిచేస్తానని అన్నారు.

# అకాల వర్షానికి తడిసిన వడ్లను యుద్ధ ప్రతిపాదికన కొనుగోలు చేయాలి

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ను బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సందర్శించి రైతుల సమస్యను అడిగి తెలుసుకున్నారు.
వడ్ల కొనుగోలు కేంద్రలలో నిల్వ ఉన్న వడ్ల ను ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రతిపదికన కొనుగోలు చేయాలనీ,పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, రానున్న రోజుల్లో మరిన్ని వర్షలు కురిసే అవకాశం ఉండటం వలన వడ్ల కొనుగోలు కేంద్రలలో ఉన్న వడ్ల ను వెంటనే కొనుగోలు చేయాలి,గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వలని,వడ్లకి ఇచ్చే ధరను గ్రేడ్ సిస్టమ్ లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు....

# అంగరంగ వైభవంగా మొదలైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**బద్వేలు** గోనుపల్లి, గోనుపల్లి గిరిజన వాడలు గోవింద, పెంచల నామస్మరణలతో మారుమోగాయి. తప్పెట్లు,తాళాలు, బాజాభజంత్రీల నడుమ ఉభయ దేవేరులతో కలిసి పెంచల నృసింహుడు బ్రహ్మోత్సవాలు చేసుకునేందుకు అత్తారింటి నుంచి కోనకు పయనమయ్యారు.తొలుత గోనుపల్లి గ్రామంలోని పెంచల ఆలయం నుంచి పల్లకిలో చెంచులక్ష్మి అమ్మవారి ఇంటికి (గిరిజనవాడ)కు చేరుకున్నారు. కొత్త అల్లుడి రాకతో గిరిజనవాడలో సంబరాలు అంబరాన్నంటాయి. ఇంటికి వచ్చిన అల్లుడికి గిరిజనులు తమ ఆచారం ప్రకారం పుట్టతేనె, ఇంజేటి గడ్డలు, నారె మొలతాడును సారెగా ఇచ్చారు.వాడలోని ప్రతి ఇంటి వద్ద ప్రత్యేక పందిళ్లు, ముగ్గులు వేసి వధూవరులకు ఘన స్వాగతం పలికారు. అత్తారింటికి చేరుకున్న నవవరుడిని (శ్రీవారిని) చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు గిరిజనవాడకు చేరుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ముత్తె దువులు వదూవరులను గ్రామ పొలిమేర వరకు సాగనంపారు. ప్రత్యేకంగా ఆలంకరించిన పల్లకిలో దేవేరులతో కలిసి కొలువుదీరిన స్వామివారు గ్రామ శివారులోని గొల్లబోయి ఆలయానికి చేరుకుని తొలిదర్శనం గొల్లబోయికి ఇచ్చారు. ఆనంతరం బోయలు పల్లకి మోసుకుంటూ ఆరు కి.మీ కాలినడకన కోనకు వేయ నమయ్యారు. సహజ సిద్ధమైన చల్లని వాతావరణంలో కొద్ది దూరం, ట్యాంకర్లతో పట్టిన నీటితో చల్లబడ్డ రోడ్డుపై మిగిలిన దూరం వందలాది మంది భక్తులతో శ్రీవారు కోనకు చేరారు. ఆలయ ఈవో విజయ సాగర్ బాబు, ప్రధాన అర్చకులు రామయ్యస్వామి, పెంచలయ్యస్వామి,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. ఇక్కడ ఆరు రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించుకుని తిరిగి స్వామివారు గోనుపల్లికి చేరుకుంటారు.ఈ సందర్భంగా వారం పాటు గోను పల్లివాసులు నియమనిష్టలతో మాంసాహారాలకు దూరంగా ఉంటారు. కాగా పెంచలకోనలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక స్నపన తిరుమంజనం, విశేష పూజలు నిర్వహించారు.

# కట్టంగూరు ఎర్రసానిగూడెంలో వ్యక్తిదారుణ హత్య

**నల్గొండ** కృష్ణా జిల్లా ఇల్లా పామర్రుకు చెందిన ఆటో డ్రైవర్ కొల్లూరి రాజ వర్ధన్ నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం ఎర్రసానిగూడెంలో దారుణ హత్య కు గురయ్యాడు. మృతదేహం ఎర్రసానిగూడెం హైవే పక్కన చెట్లలో పడి ఉంది. కాళ్లు కట్టి.. నోట్లో గుడ్డలు కుక్కి హత్య..చేతి పై బలమైన ఆయుధంతో పొడిచినట్లు గుర్తులు వున్నాయి. డబ్బులు కోసమే హత్య జరిగి ఉండవచ్చు అని చపోలీసులు అనుమానిస్తున్నారు. కట్టంగూరు పోలీసులు హత్య కేసు కింద కేసు నమోదు చేసారు. మృతుడు శుక్రవారం రాత్రి మొవ్వ మండలం నిడుమోలు నుంచి టాటా ఏసీ లో సామాన్లు తీసుకుని హైదరాబాద్ బయలుదేరినట్లు సమాచారం.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేల కథేంటీ

**హైదరాబాద్ :** బిజెపికి సంబంధించిన ముగ్గురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సచివాలయంలో భేటీ అవ్వడంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ ఆదివారం రేవంత్ ను కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం నిర్వహణకై ఈసీ పర్మిషన్ కోసం వెయిట్ చేస్తుండగా.. ఈ ముగ్గకు ఆయనతో భేటీ అయ్యారు.

పలు రైతు సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్ కు రిప్రెసెంటేషన్ ఇచ్చారుపైకి ముగ్గరు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని రైతు సమస్యల పరిష్కారం కోసం కలిసినట్టు ప్రచారం జరుగుతున్నప్పటికిని అంతర్గతంగా మాత్రం రాజకీయ వర్గాల్లో మరో రకమైన డిస్కషన్ నడుస్తుంది. బిజెపికి సంబంధించిన ఈ ముగ్గురు ఎమ్మెల్యేలకు గతంలో కాంగ్రెస్తో అవినాభావ సంబంధం ఉంది. బిజెపి శాసనసభా నేతగా ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎన్నికలకు ఆరు నెలల ముందు కాంగ్రెస్ నుంచి బిజెపి పార్టీలో జాయిన్ అయి నిర్మల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అందువల్ల ఆయన ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తులతో కూడా నిరంతరం టచ్ లో ఉంటారనే ప్రచారం ఉంది. ఇక మరో ఎమ్మెల్యే రామారావు పటేల్ కు కూడా ఇదే నేపథ్యముంది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గతంలో రాజకీయంగా అంతగా ఆక్టివ్ గా లేని వ్యక్తి. కానీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషయంలో మాత్రం ఆయన ఎప్పుడూ నెగటివ్ గా స్పందించిన సందర్భాలు లేవు.ఈ ముగ్గరు బిజెపి ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి తో సచివాలయంలో సమావేశం వెనక పార్టీ మార్పు ఉండొచ్చనే చర్చ నడుస్తుంది. వాస్తవానికి రైతు సమస్యలపై గనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిజెపి తరఫున వినతి పత్రాలు అందించాలనుకుంటే.. ఆ పార్టీ శాసనసభ పక్షం హోదాలో ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి పార్టీలోని మిగతా ఎమ్మెల్యేలు అందరికీ సమాచారం ఇవ్వాల్సింది. అలా కాదనుకుంటే రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓ బహిరంగ లేఖ రాసినా సరిపోయేది.
కానీ,ఇక్కడ అలా జరగలేదు. టీ-బీజేపీ శాసనసభా పక్ష హోదాలో ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి మిగతా ఎమ్మెల్యేలందరికీ సమాచారం అందించనట్టు తెలుస్తోంది. అందువల్లే ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి ని కలవడం వెనక పార్టీ మార్పే మెయిన్ రీజన్ అయ్యి ఉంటుందనే డిస్కషన్ జరుగుతోంది.

## రైతులు దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా
# సలహాలు వినండి
### - సూచనలు పాటించండి

**కమాన్ పూర్** రైతులు దృశ్యశవణ మాధ్యమం ద్వారా శాస్త్రవేత్తలు చెప్పే సలహాలు సూచనలు పాటించాలని కమాన్ పూర్ మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు. గుండారం రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రైతులకు పంటలపై అవగాహన మరియు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇందులో విత్తన మేల జరుగు స్థలాలు నూతన వరి వంగడాల లభ్యత గురించి తెలపడం జరుగుతుందని స్పష్టం చేశారు.
రాబోవు వర్షాకాలం లో వివిధ వరి వంగడాలు – నాణ్యమైన సన్నపు విత్తన వడ్లు ప్రాముఖ్యత– వాటి కాల పరిమితి వివరాలు మరియు యూనివర్సిటీ ద్వారా నూతనంగా విడుదలైన అణువైన రకాలు గూర్చి చర్చ ఉంటుందని పేర్కొన్నారు. .వరి పంట కోత అనంతరం వరి కొయ్య లను కాల్చి వేయకుండా భూమిలో కలియ దున్నడం వల్ల కలిగేటువంటి లాభాలను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ వింగ్ వారు రూపొందించిన వీడియోను ప్రసారం చేస్తారు. .అనంతరం వరి కొయ్యలను భూమిలో కలియ దున్నడం వల్ల కలిగే లాభాలను శాస్త్రవేత్తలు వివరించనున్నారు. పైన అవగాహన కార్యక్రమం కలదు.రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో హాజరుకావాలని కోరారు.

## రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మార్వో కు గంగాధర బీజేపీ నాయకుల వినతిపత్రం

**చొప్పదండి :** రైతులు పడుతున్న ఇబ్బందులపై రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బిజెపి నాయకులు సోమవారం గంగాధర ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని ఈ సందర్భంగా బీజేపీ చొప్పదండి నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందడానికి నిరసనగా గంగాధర ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైనందున 2 నెలలు పూర్తి అవుతున్న వడ్ల కొనుగోలు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అకాల వర్షాల వలన వడ్లు కొనుగోలు ఆలస్యం కావడం వలన రైతులు వరి ధాన్యాన్ని అమ్ముకోలేక వడ్ల కొనుగోలు కేంద్రాలలోనే మొలకలు ఎత్తే పరిస్థితి వచ్చిందని అన్నారు.క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలని ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ.12 వేలు ఇవ్వాలని రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకానక్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలని సమగ్ర పంటల బీమాన అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలని అన్నారు.కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలని గంగాధర మండల బిజెపి శాఖ ద్వారా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ మండల ప్రధాన కార్యదర్శులు పంజాల ప్రశాంత్ గౌడ్,రేండ్ల శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు వొడ్నాల రాజు, సామల మహిపాల్,మండల అధికార ప్రతినిధి సర్వ శ్రీనివాస్, మండల దళిత మోర్చా అధ్యక్షులు తాళ్ల రాజశేఖర,కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు కట్ల శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు జారతకొండ మహేష్, పెరుక శంకర్,మండల గౌడ సెల్ అధ్యక్షులు పరశురాములు గౌడ్,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన హరి కృష్ణను అభినందించిన ప్రభుత్వం విప్ లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల** జిల్లాలోని బుగ్గారం మండలం సిరికొండ గ్రామానికి చెందిన పంచిత హరి కృష్ణ ఇటీవల జరిగిన ఇంటర్ నేషనల్ సాఫ్ట్ బాల్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించాడు.. ఈ మేరకు సోమవారం రోజున ధర్మపురిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ సాఫ్ట్ బాల్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన పంచిత హరి కృష్ణని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..

## ఇబ్బందులు తలెత్తకుండా
# ధాన్యం కొనుగోలు చేయాలి
### - ఐకేపీ సెంటర్‌ని సందర్శించిన ఎమ్మెల్సీ

**జగిత్యాల :** ఐకెపి సెంటర్లకు ధాన్యం తరలించిన రైతుల ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు జరపాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.సోమవారం జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట్ గ్రామంలోని ఐకేపీ సెంటర్ ను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కొనుగోలు వేగవంతం చేసి ఈ నెల 23 తేది లోపు ఐకేపీ సెంటర్లలో వడ్లు లేకుండా ప్రభుత్వం కొనుగోలు పూర్తి చెయ్యాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ వెంట నాయకులు, రైతులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# జూన్ ఐదు వరకు 144 సెక్షన్

**పల్నాడు** పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి లత్కర్ శ్రీకేష్ బాలాజీ రావు లో నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహించరు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేకమైన పరిస్థితుల్లో పల్నాడు జిల్లాకి రావడం జరిగింది కౌంటింగ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపడతాము. జిల్లాలో అన్ని పోలింగ్ స్టేషన్లో సజావుగా ఎన్నికలు జరిగాయి..కొన్ని చోట్ల మాత్రమే జరిగిన పరిస్థితులకు ఇలాంటి సంఘటనలు ఎదుర్కోవలసి వచ్చింది ఇప్పటివరకు పలువురుపై కెసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.ఏడు నియోజకవర్గాలలో వైలెన్స్ కి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాము. 7 అసెంబ్లీ నియోజకవర్గాలు,ఒక పార్లమెంట్ కి గాను 196 కౌంటింగ్ టేబుల్స్,700 మంది సిబ్బందితో కౌంటింగ్ నిర్వహిస్తున్న, పోలింగ్ రోజు జిల్లాలో 15లక్షల 85వేల ఓట్లు పోలయ్యాయి, శాంతిభద్రతల దృష్ట్యా ఏర్పాటు చేసిన 144 సెక్షన్ జూన్ 5వరకు కొనసాగిస్తున్నాము..జరగబోయే పరిస్థితులు బట్టి చర్యలు తీసుకుంటామని అయన అన్నారు.

## పోలీసులు విస్తృతంగా వాహనాల
# తనిఖీలు, భారీగా వాహనాల సీజ్

**విజయవాడ** విజయవాడలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈరోజు ఉదయం గుణదల, మాచవరం, సత్యనారాయణపురం , వన్ టౌన్, ప్రాంతాలలో వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు... రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానాలు విధించారు, అలాగే ఎటువంటి రికార్డులు లేని వాహనాలు సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు...

## మే 22న తిరుమలలో
# శ్రీ నృసింహ జయంతి

**తిరుమల :** తిరుమల శ్రీవారి ఆలయంలో మే 22న నృసింహ జయంతి జరుగనుంది. ప్రతి ఏటా వైశాఖ మాసం స్వాతి నక్షత్రంలో నృసింహ జయంతిని నిర్వహిస్తారు. శ్రీ యోగ నరసింహస్వామివారి మూలమూర్తికి ప్రత్యేక అభిషేకం చేస్తారు.వసంత మండపంలో శ్రీ నరసింహస్వామి వారి పూజ వైశాఖ మాస ఉత్సవాల్లో భాగంగా తిరుమల వసంత మండపంలో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శ్రీ నరసింహస్వామి వారి పూజ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.

## సిద్దిపేట నుండి సిరిసిల్లకు
# రైల్వే లైన్ భూసేకరణ

**సిద్దిపేట** జిల్లాలోని చిన్నకోడూరు నారాయణరావు పేట మండలాల్లో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చెయ్యాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశించారు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రైల్వే ప్రాజెక్టు ముఖ్య అధికారులు, రెవెన్యూ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. రైల్వే అదికారులు ఈ సమావేశంలో జిల్లాలో చిన్నకోడూరు, నారాయణ రావు పేట మండలాల్లో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ వివరాలు గురించి రైల్వే అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్నకోడూరు మండలం లో పెద్దకోడుర్, చిన్నకోడూరు మాచాపూర్ గంగాపూర్ విఠలాపూర్ నారాయణరావు పేట, మండలం లో గుర్రాల గొంది, జక్కాపూర్ గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న భూసేకరణను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఆయా మండల తహసీల్దార్ లకు తెలిపారు. ఆయా భూసేకరణను వేగంగా పూర్తి చేసి రైల్వే అధికారులకు అప్పగించాలని తెలిపారు. కొన్ని గ్రామాల్లో స్టోన్ బ్లాస్టింగ్ వలన పంట నష్టపోతున్న రైతులు నష్ట పరిహారం అందాకే పనులు జరపాలని, రైతులు అడ్డుతగులుతున్నారని తెలుపగా త్వరగా నష్ట పరిహారం అందించాలని కలెక్టర్ రైల్వే అధికారులకు తెలిపారు. ఈ సమావేశం లో ఆర్డీఓ పి. సదానందం, రైల్వే అధికారులు మూర్తి, జనార్దన్ ఇతర అధికారులు అయా మండల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్‌కు తోటి పోలీసుల చేయూత



**సిద్దిపేట** సయ్యద్ సలీమ్ మొద్దీన్, హెడ్ కానిస్టేబుల్, 1995 బ్యాచ్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. 1995 బ్యాచ్ మెంట్ మిత్రులందరూ కలసి కుటుంబ సభ్యులను పరామర్శించి, సిద్దిపేట పట్టణం నసీర్ నగర్ సయ్యద్ సలీమ్ మొద్దీన్ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో బ్యాచ్ అధ్యక్షుడు మహ్మద్ పాషా, త్రీ టౌన్ ఎస్ఐ విజయ్ భాస్కర్, బ్యాచ్ మెంట్ మిత్రులు శ్రీనివాస్ రావు, నర్సింగరావు, రాజమల్లు, ప్రభాకర్, అనిల్, రాజిరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడారం ఆలయ అధికారులు కీలక ప్రకటన

**మేడారం** మేడారం తాడ్వాయి మేడారంలోని, వనదేవతలు సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని ఈ నెల 29. 30 తేదీల్లో మూసివేస్తున్నట్లు పూజారులు ప్రకటించారు. స్థల కేటాయింపుపై ప్రభుత్వం, దేవాదాయ అధికారుల తీరును నిరసిస్తూ ఆ తేదీల్లో ప్రాంగణం వద్ద ధర్నా నిర్వహించనున్నామని ఆదివారం వెల్లడించారు. 1993లో మేడారం జాతర భవిష్యత్తు అవసరాల కోసం వరంగల్‌లోని కేంద్ర కారాగారానికి ఎదురుగా 1000, గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. ఇందులో ఏడాది క్రితం భద్రకాళి, మెట్టుగుట్ట, మేడారం జాతర నిధులతో ధార్మిక భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని, స్థలాన్ని భద్రకాళి దేవస్థానం అధీనంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, స్థలం వనదేవతలదని నిర్మాణ ఖర్చులను జాతర ఆదాయం నుంచి ఇస్తామని, స్థలం, భవనం అప్పగించాలని పూజారులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై మంత్రి సీతక్క, కలెక్టర్, దేవాదాయశాఖ అధికారులకు వినతిపత్రాలిచ్చినా స్పందన లేకపోవడంతో గద్దెలు, ప్రాంగణానికి తాళాలు వేసి, ధర్నా నిర్వహించనున్నామని పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, పూజారులు తెలిపారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి
# గ్రీవెన్స్ డే కార్యక్రమం
### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**రాజన్న సిరిసిల్ల** గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 16 ఫిర్యాదులు స్వీకరణ. ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10.00 గంటల నుండి 3.00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 16 ఫిర్యాదులు, స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ, బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# జగన్ ఓడిపోతాడు

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్ఆర్ సీపీ అధికారంలో కొనసాగబోదని ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మరోసారి వ్యాఖ్యలు చేశారు. ఏపీలోని అధికార పార్టీకి ఘోరమైన పరాజయం ఎదురు అవుతుందని తేల్చి చెప్పారు. తాము కచ్చితంగా గెలుస్తామని.. సీఎం జగన్ మోహన్ రెడ్డి చెప్పినా ఫలితం ఉండబోదని అన్నారు. ఆయన నమ్మకం వ్యక్తం చేసినట్లుగానే రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ లాంటివారు కూడా చెబుతున్నారని.. వారి పార్టీలు ఎన్నికల్లో గెలవబోవని చెప్పారు. ప్రముఖ జర్నలిస్టు బర్కాదత్‌కు ఢిల్లీలో ప్రశాంత్ కిషోర్ ఒక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కిషోర్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల ఫలితాల్లో నా అంచనాలు తప్పయితే నా ముఖంపై పేడ పడుతుంది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో నాతో సవాలు చేసిన అమిత్ షా ముఖంపై పేడ పడింది. అలాగే జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల అవుతాయి. నేను చెప్పింది నిజమైతే జగన్ మోహన్ రెడ్డి ముఖంపై పేడ పడుతుంది.. లేదంటే నాపై పడుతుంది" అని ప్రశాంత్ కిషోర్ అన్నారు. ఎన్నికల ముందే ఓటమిని ఏ రాజకీయ నాయకుడు కూడా అంగీకరించరని పీకే తెలిపారు. తాను పదేళ్లకు పైగానే ఎన్నికల క్షేత్రంలో పని చేస్తున్నానని చెప్పారు. ఓట్ల లెక్కింపు రోజు నాలుగైదు రౌండ్లు పూర్తయిన తర్వాత వరకు కూడా రాజకీయ నాయకులు ఓటమిని అంగీకరించబోరని చెప్పారు. రాబోయే రౌండ్లలో తమకే మెజారిటీ వస్తుందనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేస్తుంటారని చెప్పారు. అటు చంద్రబాబు కూడా ఈ ఎన్నికల్లో గెలుస్తామని చెబుతున్నారని.. అయితే, జగన్ మాత్రం గతంలో కంటే ఎక్కువ సీట్లు గెలుస్తామని చెప్పుకుంటున్నారని ప్రశాంత్ కిషోర్ అన్నారు. మరోవైపు, దేశవ్యాప్త ఎన్నికల పరిణామాలపై ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి గతంలో కంటే సీట్లు తగ్గవని అభిప్రాయపడ్డారు.

# ప్లే ఆఫ్ బెర్తులు ఖాయం

**హైదరాబాద్ :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్లే ఆఫ్ బెర్తులు ఖాయమైయ్యాయి. ఇక టైటిల్ కోసం జరిగే అసలు పోరుకు నాలుగు జట్లే మిగిలాయి. భీకర ఫామ్‌లో ఉన్న ఈ నాలుగు జట్ల మధ్య పోరు అభిమానులకు అసలైన కిక్‌ను అందించనుంది. చివరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం సాధించి పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్–కోల్‌కత్తా జట్ల మధ్య మ్యాచ్ ఒక్క బంతి కూడా పడకుండా రద్దు కావడంతో రాజస్థాన్ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. ఇక మే 21 నుంచి నాకౌట్ మ్యాచ్‌లకు తెరలేవనుంది. మే 21న అహ్మదాబాద్ వేదికగా జరగనున్న తొలి క్వాలిఫియర్... మే 22న ఎలిమినేటర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మంగళవారం క్వాలిఫైయర్ 1 మ్యాచ్... అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనుంది. ఈ తొలి క్వాలిఫయర్ మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్ రైడర్స్– సన్ రైజర్స్ హైదరాబాద్ మధ్య ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. అనంతరం మే 22వ తేదీ బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలోనే రాజస్థాన్ రాయల్స్ జట్టుతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఆ మ్యాచ్‌లో ఓడిన జట్టు ఇంటిముఖం పడుతుంది. ఇందులో గెలిచిన జట్టు... క్వాలిఫయర్ వన్‌లో ఓడిన జట్టుతో అమీతుమీ తేల్చుకోనుంది. కోల్ కతా నైట్ రైడర్స్ లేదంటే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఏదో ఒక జట్టు రాయల్ ఛాలెంజర్స్ లేదంటే రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్ చేరుతుంది. క్వాలిఫైయర్ 1 గెలిచిన జట్టుతో మే 26వ తేదీన చెన్నైలోని చిదంబరం స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.కోల్‌కత్తాపై నెగ్గి పాయింట్స్ టేబుల్ లో రెండో స్థానంలో నిలవాలనుకున్న రాజస్థాన్ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. మ్యాచ్ రద్దుతో కేకేఆర్, రాజస్థాన్ కు చెరో పాయింట్ లభించింది. సన్‌రైజర్స్, రాజస్థాన్ 17 పాయింట్లతో ఉండగా, మెరుగైన రన్ రేట్ కలిగిన హైదరాబాద్ టీమ్ రెండో స్థానానికి చేరి క్వాలిఫయర్ 1కు అర్హత సాధించినట్లయింది. ఐపీఎల్ సీజన్ 17 లీగ్ స్టేజీలో కోల్‌కతా నెంబర్ 1గా నిలిచింది. అహ్మదాబాద్ వేదికగా కోల్‌కతా, హైదరాబాద్ జట్ల మే 21న మధ్య క్వాలిఫయర్–1 జరగనుంది. నెగ్గిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరగా.. ఓడిన జట్టు బుధవారం ఆర్సీబీ, రాజస్థాన్‌ల మధ్య జరగనున్న ఎలిమినేటర్ మ్యాచ్ విజేతతో క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో తలపడనుంది.

# కౌంటింగ్ టైం...

**విజయవాడ : :** ఏపీలో ఎన్నికల కౌంటింగ్ తేదీ దగ్గర పడుతున్న వేళ.. ఎన్నికల సంఘానికి ఇంటెలిజెన్స్ నివేదిక తాజాగా ఇచ్చింది. కౌంటింగ్ కు ముందు తర్వాత కాకినాడ సిటీ , పిఠాపురం నియోజకవర్గాల్లో అల్లర్లు జరిగే ఛాన్స్ ఉందని అప్రమత్తం చేసింది. ఆయా నియోజకవర్గాల్లోని ఏటిమొగ, దుమ్ములపేట, రామకృష్ణారావుపేటతో సహా పలు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించింది. దీంతో ఎన్నికల సంఘం ఆ ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఎన్నికల్లో గొడవలు చేసిన, ప్రేరేపించిన వ్యక్తులపై నిఘా ఉంచాలని పోలీసులకు సూచించింది. కాగా, జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. ఇప్పటికే ఈవీఎంలు ఉంచిన స్ట్రాంగ్ రూంల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ కొనసాగుతోంది. సీసీ కెమెరాలతో భద్రతా సిబ్బంది నిరంతరం స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఇంటెలిజెన్స్ నివేదికతో ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. ఆ రెండు నియోజకవర్గాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన అధికారులు.. పోలీసులకు కీలక సూచనలు ఇచ్చారు. ఆయా నియోజకవర్గాల్లో ఎవరెవరికి నేర చరిత్ర ఉందనే దానిపై ఆరా తీస్తున్నారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అల్లర్లు జరగకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో భారీగా బలగాలను మోహరిస్తున్నారు. పోలింగ్ రోజు, అనంతరం జరిగిన హింసాత్మక ఘటనల దృష్ట్యా అవి పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయా జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులకు ఇప్పటికే ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. మరోవైపు, రాష్ట్రంలో ఈ నెల 13న పోలింగ్ రోజు, అనంతరం జరిగిన అల్లర్లపై సిట్ ప్రాథమిక నివేదికను సోమవారం డీజీపీకి విచారణ బృందం అందించనుంది. అలాగే, సీఎస్ కు కూడా నివేదిక అందించనుండగా.. ఆయన ద్వారా సీఈవో, సీఈసీకి నివేదిక చేరనుంది. డీజీపీకి నివేదిక సమర్పించిన అనంతరం సిట్ అధికారులు ప్రెస్ నోట్ విడుదల చేయనున్నారు. అయితే, పూర్తి స్థాయి నివేదికను అందించేందుకు మరిన్ని రోజులు గడువు కోరే అవకాశం ఉందని సమాచారం. గత రెండు రోజులుగా 3 జిల్లాల్లో పర్యటించిన సిట్ సభ్యులు.. నేతలు, స్థానికులు, పోలీసుల నుంచి వివరాలు సేకరించారు. ఆయా ఘటనా స్థలాలను పరిశీలించి అల్లర్లకు సంబంధించిన వీడియోలను పరిశీలించారు. అటు, ప్రాథమిక విచారణ పూర్తైన క్రమంలో.. అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో కేసుల విచారణపై కూడా సిట్ సమీక్ష పూర్తి చేయనుంది. ఈ కేసుల విచారణపై ఇక ముందు కూడా పర్యవేక్షణ కొనసాగనుంది. రానున్న రోజుల్లో మరింత లోతుగా విచారణ చేయనున్నారు. మరోవైపు, పోలింగ్ అనంతరం అల్లర్లపై మరిన్ని కేసులు నమోదు చేసేందుకు సిట్ అధికారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే స్థానిక పోలీసులకు దీనికి సంబంధించి పలు సూచనలు చేశారు. అల్లర్లలో ప్రమేయం ఉన్న రాజకీయ నేతల అరెస్టుపై కూడా సిట్ విచారించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పోలీసులకు తగు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం

**కొత్త నియామకాలు** రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఈసీ పలువురు పోలీస్ అధికారులపై వేటు వేసిన విషయం తెలిసిందే. వారి స్థానంలో కొత్త వారిని నియమిస్తూ ఎన్నికల సంఘం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఐదుగురు డీఎస్పీలతో పాటు ఐదుగురు సీఐలు, ఇద్దరు ఎస్ఐలను కొత్తగా నియమించింది. నరసరావుపేట డీఎస్పీగా ఎం.సుధాకర్, గురజాల డీఎస్పీగా సీహెచ్ శ్రీనివాసరావు, తిరుపతి డీఎస్పీగా రవిమనోహర్ చారి, తిరుపతి స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా ఎం.వెంకటాద్రి, తాడిపత్రి డీఎస్పీగా జనార్ధన్ నాయుడులకు ఈసీ పోస్టింగ్ ఇచ్చింది. అలాగే, పల్నాడు ఎస్బీ సీఐగా బి.సురేష్ బాబు, పల్నాడు ఎస్బీ సీఐ 2గా యూ.శోభన్ బాబు, తిరుపతి ఎస్బీ సీఐగా విశ్వనాథ్ చౌదరి, అలిపిరి సీఐగా ఎం.రామారావు, తాడిపత్రి సీఐగా పి.నాగేంద్ర ప్రసాద్ లను నియమిస్తూ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ఎన్నికల సమయంలో అల్లర్ల కట్టడిలో విఫలం అయ్యారంటూ పలువురు పోలీస్ అధికారులపై ఎన్నికల సంఘం వేటు వేసింది.ఏపీలోని 3 కొత్త జిల్లాలకు సైతం ఎన్నికల సంఘం ఇటీవలే (మే 18న) కొత్త ఎస్పీలను నియమించింది. పల్నాడు జిల్లా ఎస్పీగా మల్లికా గార్గ్, తిరుపతి జిల్లా ఎస్పీగా, హర్షవర్ధన్, అనంతపురం ఎస్పీగా గౌతమి శాలిని నియమించారు. పోలింగ్, అనంతరం ఈ జిల్లాల్లో జరిగిన హింసాత్మక ఘటనలతో అక్కడున్న ఎస్పీలపై చర్యలు తీసుకుంది. అలాగే, పల్నాడు జిల్లా కలెక్టర్‌గా శ్రీకేశ్ బాలాజీని నియమించింది.

## ఓటు వేసిన ప్రముఖ నటుడు అనిల్ కపూర్

**ముంబాయి** లోక్సభ ఐదో విడత ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రముఖ నటుడు అనిల్ కపూర్ ముంబైలోని పోలింగ్ స్టేషన్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన తరువాత నటుడు అనిల్ కపూర్ మాట్లాడుతూ 'ఈరోజు సంతోషకరమైన రోజు. నేను నా ఓటు వేశాను. భారత పౌరులందరూ ఓటు వేయాలి' అని అన్నారు. ఎన్నో చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించిన ఆయన యానిమల్ సినిమాలో తండ్రి పాత్రలో అద్భుతంగా నటించి తెలుగు ప్రేక్షకులకి మరింత దగ్గరయ్యారు.

## బెంగళూరులో రేవ్ పార్టీ ఏపీ మంత్రి కారు

**బెంగళూరు** బెంగళూరు పోలీసులు భారీ రేవ్ పార్టీని భగ్నం చేసారు. సిసిబి పోలీసులు సుమారుగా 100 మందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాంకర్డ్ సంస్థకు చెందిన రామకృష్ణ రెడ్డి ఫార్మ్ హౌస్ లో రేవ్ పార్టీ కలకలం రేపింది.పార్టీలో కొకైన్, ఎండిఎంయే డ్రగ్స్ స్వాధీనంచేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 25 మంది యువతులు ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్ కు చెందిన వ్యక్తి రేవ్ పార్టీ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. దాదాపు పదిహేను విలాసవంతమయని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి అధికారిక స్టిక్కర్ వున్న మెర్సిడెస్ కారు కుడా లభించింది

## హార్సిలి హిల్స్‌లో ప్రైవేటు బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం

**బి కొత్తకోట** ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ లోని మూడవ మలుపు వద్ద ప్రయివేట్ బస్సుకు బ్రేక్ ఫెయిల్ కావడంతో ప్రమాదవశాత్తు రోడ్డు పక్కనున్న బండరాయిని ఢీకొంది. చిన్నమండెం నుండి పర్యాటకులతో ఆదివారం హార్సిలీహిల్స్ ను సందర్శించి తిరుగు ప్రయాణంలో రాత్రి మూడవ మలుపు వద్ద బ్రేకులు ఫెయిల్ అవడంతో ఘటన చోటుచేసుకుంది. బస్సులో దాదాపు 40 మంది పైగా పర్యాటకులు ఉండగా ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగక పోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## తిరువూరులో వాహనాల తనిఖీలు

**తిరువూరు** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలో పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు వాహనాలకు ఎటువంటి పత్రాలు లేకుండా తిరుగుతున్న గుర్తించి వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు. సిఐ అబ్దుల్ నబీ వాహనదారులతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతివారికి లైసెన్స్ కలిగి ఉండాలి ద్విచక్ర వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలి లేనియెడల వాహనాన్ని సీజ్ చేస్తామని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి లేనియెడలకఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజాప్రశ్న

హైదరాబాద్, మంగళవారం 21, మే 2024

# ఈనెల 24న పాలిసెట్ ప్రవేశ పరీక్ష

**జగిత్యాల** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా డిప్లమా కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే (పాలీసెట్-2024) ఎంట్రన్స్ పరీక్షను ఈనెల 24న నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్స్, పాలీసెట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేసినట్లు అందులో సుమారుగా 2,000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సమయానికంటే గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఓఎంఆర్ విధానంలో జరిగే ఈ పరీక్షకు బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ మాత్రమే వాడాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని కోఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కొండగట్టులో 3 రోజులు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు

## - జయంతి పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



**జగిత్యాల :** ఈనెల 30 నుండి జూన్ 01 వరకు మూడు రోజులు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా క్షేత్ర సంప్రదాయ సారముగా హోమ, పూజ, అర్చనాది సేవలతో పాటు ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ సందర్భంగా జయంతోత్సవము ఆహ్వాన ప్రతులను, పోస్టర్ ను కలెక్టర్ సోమవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.

### శ్రీ హనుమాన్ జయంతి రోజు వారి కార్యక్రమ వివరాలు

29 సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు యగశాల శుద్ధి, పుణ్యాహవచనం, అఖండ దీపస్థాపన.30 న ఉదయం 6 గంటలకు యగశాల శుద్ధి, పుణ్యాహవచనం, అంకురార్పణ, అఖండ దీపస్థాపన, స్వస్తి వాచనము, రక్షాబంధనము, ఋత్విక్ వరణము, అరుణి మధనము, దేవతాహ్వానము, అగ్ని ప్రతిష్ట హవనము, అభిషేకములు, ధ్వజారోహణము, నవగ్రహ స్థాపన, పారాయణాలు నైవేద్యము, తీర్థ ప్రసాద వినియోగము. సాయంత్రం 5 గంటలకు హోమము, మహా నైవేద్యము, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద వినియోగము, సాంస్కృతిక భక్తి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.మే 31 న ఉదయం 9 గంటలకు హోమము, నవగ్రహ ఆరాధన, సుందరకాండ పారాయణము, అభిషేకము, సహస్రనామార్చన, మహానివేదన, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగము. సాయంత్రం 5 గంటలకు కుంకుమార్చన సహస్రనామార్చన (పుష్పాలతో), పారాయణాలు, హోమము, మహానివేదన, తీర్థ ప్రసాద వినియోగము, సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని తెలిపారు. జూన్ 1న ఉదయం 3 గంటలకు తిరుమంజనము మరియు ద్రావిడ ప్రబంధ పారాయణములుఉదయం 9 గంటలకు హవనము, శ్రీస్వామి వారికి పంచామృత క్షీరాభిషేకం, సహస్రనాగవల్లి అర్చన ఉదయం 10 గంటలకు తులసి అర్చన హోమము మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి, స్నపన తిరుమంజనము, ఊయల సేవ, మంత్ర పుష్పము, మహానివేదన, తీర్థ ప్రసాద వినియోగము, సామూహిక భజన. సాయంత్రం 5 గంటలకు ఆరాధన సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు అమ్మవారి కుంకుమార్చన, ఓడిబియ్యము. సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు సహస్ర దీపాలంకరణ సాయంత్రం 9 గంటలకు గరుడ వాహన సేవ సాయంతరం 3 గంటల 30 నిమిషాలకు కంకణోద్వాసన, మంత్రపుష్పము, మహదశీర్వాదము, సామూహిక భజన, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు ఉంటాయని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, కొండగట్టు ఆలయ ఈ. ఓ. చంద్రశేఖర్, డిప్యూటీ ఈ . ఓ అంజయ్య పాల్గొన్నారు.

# చెడ్డి గ్యాంగ్ తరహాలో కొత్తగా కలకలం సృష్టిస్తున్న చుడీదార్ గ్యాంగ్



**హైదరాబాద్** హైదరాబాద్‌లో చెడ్డి గ్యాంగ్ తరహాలో కొత్తగా చుడీదార్ గ్యాంగ్ కలకలం సృష్టిస్తుంది. ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి జెక్ కాలనీలోని ఆకృతి ఆర్కేడ్ అపార్ట్‌మెంట్‌లో దుండగులు చుడీదార్ వేసుకొని దొంగతనానికి పాల్పడ్డారు. వెంకటేశ్వర్ రావు అనే వ్యక్తి ఇంట్లో 4 తులాల బంగారం, రూ. లక్ష నగదు, ల్యాప్ టాప్ ను చుడీదార్ వేసుకున్న గ్యాంగ్ దొంగతనం చేసింది. ఇద్దరు దుండగులు చుడీదార్ ధరించి దొంగతనానికి పాల్పడిన వీడియో సిసి టివి ఫూటేజీలో నిక్షిప్తమైంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# మే 21, 22వ తేదీలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 294వ జయంతి ఉత్సవాలు

**తిరుపతి :** మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 294వ జయంతి ఉత్సవాలను మే 21, 22వ తేదీల్లో తిరుపతి, తరిగొండలో వైభవంగా నిర్వహించనున్నారు.

### తిరుపతిలో....

మే 21, 22వ తేదీల్లో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10 గంటలకు సాహితి సదస్సు నిర్వహించనున్నారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తి సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి. మే 22వ తేది ఉదయం 8 గంటలకు తిరుపతి ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద ఉన్న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ విగ్రహానికి పుష్పాంజలి సమర్పిస్తారు.

### తరిగొండలో...

మే 22వ తేది తరిగొండ శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, ఆలయ ప్రాంగణంలో పుష్పాంజలి, సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో గోష్టి గానం, హరికథ నిర్వహిస్తారు.

# ఛత్తీస్ గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

## వ్యాన్ బోల్తా పడి 17 మంది దుర్మరణం



**రాయ్ పూర్ :** ఛత్తీస్ గఢ్ రాష్ట్రం కవార్ధా ప్రాంతంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బహపనీ ప్రాంతంలో ప్రయాణికులతో వెళుతున్న వ్యాన్ బోల్తా పడడంతో 17 మంది దుర్మరణం చెందగా ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు.

వాహనదారుల సమాచారం మేరకు పోలీసులు, ఆరోగ్య సిబ్బంది అక్కడికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బైగా తెగకు చెందిన వ్యక్తులు బీడీ ఆకుల సేకరించడానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్ 20 అడుగుల లోతులో పడిపోవడంతోనే మృతుల సంఖ్య పెరిగిందని సమాచారం.

# స్ట్రాంగ్ రూముల దగ్గర భారీ బందోబస్తు

**అమరావతి** స్ట్రాంగ్ రూమ్ లు వద్ద భారీ బందోబస్త్ ఏర్పాటు చేసాం. పోలింగ్ సమయంలో ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగాయి. రెండు సి ఆర్ పి ఎఫ్, ఆర్మడ్ పోలీస్ తో సుమారు 400 పోలీస్ లు బందోబస్త్ విధుల్లో ఉన్నారని విజయవాడ నగర పోలీసు కమిషనర్ పిహెచ్డి రామకృష్ణ అన్నారు.సోమవారం అయన మీడియాతో మాట్లాడారు.

స్ట్రాంగ్ రూమ్లలో కి అనుమతి ఉన్నవారిని మాత్రమే అనుమతి ఇస్తాం. పేషియల్ కెమెరా ల ద్వారా స్ట్రాంగ్ రూమ్ లకు వచ్చే వారిని గుర్తిస్తున్నాం. వీడియో గ్రఫీ తప్పని సరిగా ఏర్పాటు చేసాం,స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరా లు ఏర్పాటు చేసాం. జిల్లాలో సెక్షన్ 144 అమలులో ఉంది,కర్రలు,మారణాయుధలతో తిరగరాదు,బాణాసంచా పేల్చే అనుమతి లేనికారణంగా అవి విక్రయించే షాప్స్ లకు నోటీసులు ఇచ్చాం. స్ట్రాంగ్ రూమ్స్ ప్రాంతాన్ని రెడ్ జోన్ గా ప్రకటించ్చాం ,డ్రోన్స్ ఎగురవేస్తే చర్యలు తప్పవని అయన అన్నారు.

# తిరుమలలో మరోసారి చిరుతపులి కలకలం

**తిరుమల** తిరుమల లోమరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. అలిపిరి నడకదారిలోని అఖరి మెట్లు వద్ద రెండు చిరుతల సంచారం కనిపించింది. ..చిరుతలను చూసి భక్తులు భయంతో బిగ్గరగా కేకలు పెట్టారు. దాంతో టీటీడీ అటవీశాఖ అప్రమత్తమయింది. .భక్తులను గుంపులు గుంపులుగా పంపుతున్నారు. ..ఇప్పటికీ 6 చిరుతలను బంధించిన విషయం తెలిసిందే.

# జిల్లాలో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలి

## - మే 24 జూన్ 3 వరకు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ

## - జిల్లాలో 5530 మంది విద్యార్థులు,23 పరీక్ష కేంద్రాలు



**తిరుపతి :** జిల్లాలో పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా, నిర్వహించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డి ఆర్ ఓ పెంచల్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ నందు సంబనీదిత శాఖల సిబ్బందితో పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 5530 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని వారి కోసం 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద త్రాగునీటి వసతి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, బీపీ, షుగర్ చెక్ చేసే పరికరాలు, అత్యవసర మందులతో వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఒకరు అందుబాటులో ఉండాలన్నారు.మాస్ కాపీయింగ్‌ను నిరోధించేందుకు 2 ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి ప్రతిరోజూ కేంద్రాలను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై కూడా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.
జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ.. జిల్లాలో పదవ తరగతి మే 24 వ తేది నుంచి జూన్ 3 వ తేది వరకు జరగనున్న సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించి మొత్తం 5530 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకానున్నారని చెప్పారు. జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులను 8.45కు కేంద్రాల్లోకి అనుమతిస్తామన్నారు. ఆలస్యంగా వచ్చిన వారిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించేది లేదని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్ గురు స్వామి రెడ్డి, ఆర్ ఐ ఓ ప్రభాకర్ రెడ్డి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక రీచులను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ సృజన





**సి. బెలగల్** సి. బెలగల్ మండలంలోని ఈర్లదిన్నె, శింగవరం, ముడుమాల, పల్దొడ్డి గ్రామాలలోని ఇసుక రీచులను కలెక్టర్ సృజన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లడుతూ అక్రమంగా ఇసుకను కఠిన చర్యలు తప్పవన్నారు.

మండలంలోని తహశీల్దార్, సీఐ, ఎస్ఐ మైనింగ్ శాఖ అధికారులు చొరవతీసుకొని ఇసుక రీచుల దగ్గర సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అలాగే మండల అధికారులు అక్రమ ఇసుక పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. నది తీర ప్రాంతాల నుండి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు లారీలను తప్పనిసరిగా పరిశీలించాల్సిన బాధ్యత స్థానిక రెవెన్యూ , పోలీసులదే బాధ్యత అని తెలిపారు.అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎంతటి వారినైనా క్షమించే ప్రసక్తే లేదన్నారు.అలాగే మండలంలోని పంచాయతీలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులదే అన్నారు .కలెక్టర్ వెంట ట్రైనింగ్ కలెక్టర్ కళ్యాణి, ఆర్డీవో శేషిరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు , తహసిల్దార్ అనుపమ, ఎస్ఐ తిమ్మ రెడ్డి,మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు

# ఏసీబీ వలలో కమలాపూర్ తహసీల్దార్ మాధవి



**హన్మకొండ** హన్మకొండ జిల్లా కమలాపూర్ తహసీల్దార్ మాధవి ఏసీబీ వలలో చిక్కారు..ఒక రైతు వద్ద లంచం తీసుకుంటూ మాధవి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయారు.ఈ నేపధ్యంలో కమలాపూర్ తహసిల్దార్ ఆఫీస్ లో ఏసీబీ సోదాలు సోమవారం నాడు కొనసాగాయి. కమలాపూర్ మండలం కన్నూరు గ్రామం కు చెందిన కసరబోయిన గోపాల్ దగ్గర విరాసత్ రిజిస్ట్రేషన్ కోసం 30000 డిమాండ్ చేసినట్లు ఆరోపణ. ముందుగా 5,000 రూపాయలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నట్టు సమాచారం . ఎసిబీ అధికారులు పూర్తి క్లారిటీ ఇవ్వాల్సి ఉంది

# బీజపూర్ జిల్లాలో14మంది నక్సల్స్ అరెస్ట్

## - వీరిపై మొత్తం 41 లక్షల రివార్డు :పోలీసుల వెల్లడి



బీజపూర్ మే 20 ;మొత్తం 41 లక్షల రివార్డు కలిగి ఉన్న14మంది నక్సల్స్ ఛత్తీస్‌గడ్ లోని బీజపూర్ జిల్లాలో అరెస్ట్ అయ్యారని బీజపూర్ పోలీస్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వీరిలో ఆరుగురు మహిళలు, ఎనిమిది మంది పురుషులు ఉన్నారని తెలిపారు. గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధి లోని ముట్వెండి అటవీ ప్రాంతం, పిడియా గ్రామాల్లో ఆదివారం డిఆర్‌జి, జిల్లా పోలీస్‌ల సంయుక్త బృందం వీరిని పట్టుకోగలిగిందని చెప్పారు. 14 మంది నక్సల్స్‌లో రేణు కొసవి , మంగ్లీ అవ్లంలకు ఒక్కొక్కరికి రూ. 8 లక్షల రివార్డు ఉంది. వీరిద్దరూ మిలిటరీ కంపెనీ నెంబరు 2 కు చెందిన వారు. గంగలూరు ఏరియా కమిటీ సభ్యులు బిచ్చెం యుయికా, షర్మిలా కుర్సం, లక్ష్మీతాటి ఒక్కొక్కరిపై రూ. 5 లక్షల రివార్డు ఉంది.మరో నలుగురు క్యాడర్లకు రూ. 2లక్షల వంతున, మిగతా ఇద్దరికి లక్ష వంతున రివార్డులు ఉన్నాయని పోలీస్‌లు ప్రకటనలో వివరించారు. వారి దాచి ఉంచిన నాలుగు టిఫిన్ బాంబులు, రెండు కుకర్ బాంబులు, డిటొనేటర్లు, కార్డెక్సు వైర్, జిలటిన్ స్టిక్స్, ఫైర్‌క్రాకర్లు, మావోయిస్టుల సంబంధిత మెటీరియల్ వారి నుంచి స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈనెల 10న ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్‌ను హతమార్చడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారి వివరాలు పోలీస్‌లు ఇంకా తెలియజేయలేదు. అయితే ఈ ఎన్‌కౌంటర్ బూటకమని గ్రామస్థులు, ఉద్యమకారులు విమర్శిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను పోలీస్‌లు కొట్టి పారేశారు. వీరందరి తలపై నగదు బహుమతులున్నాయని వివరించారు.

# బెంగళూరులో రేవ్ పార్టీ కలకలం..

## - పలువురు తెలుగు నటీమణులతో సహా 100 మంది అరెస్ట్

## - ఆంధ్రాకు చెందిన ఓ ఎమ్మెల్యే పాస్ పోర్ట్ ను పోలీసులు స్వాధీనం



**బెంగళూరు** బెంగళూరులో రేవ్ పార్టీ కలకలం రేపింది. ఆదివారం రాత్రి బెంగళూరు నగరంలోని ఎలక్ట్రానిక్ సిటి సమీపంలోని ఓ ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీ జరుతున్న సమయంలో పోలీసుల దాడి చేశారు. రేవ్ పార్టీలో ఎండీఎంఏ, కొకైన్ డ్రగ్స్ వాడుతున్నట్లు గుర్తించారు. ఈ రేవ్ పార్టీలో పాల్గొన్న ఆంధ్రా, బెంగళూరుకు చెందిన 100 మందిని పోలీసులు అరెస్టు చేశారు.పట్టుబడిన వారిలో 25 మందికిపైగా యువతులు ఉన్నట్లు తెలుస్తోంది. బెంజ్ కారులో ఆంధ్రాకు చెందిన ఓ ఎమ్మెల్యే పాస్ పోర్ట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పార్టీలో పాల్గొని అరెస్టైన వారిలో పలువురు తెలుగు నటీమణులు కూడా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

# 300 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

## - అలాగే 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం



**నందికొట్కూరు :** నందికొట్కూరు పట్టణంలోని షికారిపేటలో పోలీసులు సోమవారం ఆకస్మిక దాడులు జరిపి 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అలాగే 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. నందికొట్కూరు మిడుతూరు పోలీసులు రూరల్ సిఐ విజయభాస్కర్ టౌన్ సీఐ ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నాటు సారా తయారు చేసిన విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.బాధ్యుల గురించి ఆరా తీస్తున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరిస్తూ అక్రమ మద్యం, నాటుసారాపై గట్టి నిఘా పెట్టామని వారు పేర్కొన్నారు.సారా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సారా తయారీపై సమాచారం ఉంటే ఇవ్వాలని స్థానికులను కోరారు.అనంతరం ఒకరిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ దాడుల్లో మిడుతూరు ఎస్సై జగన్మోహన్ ఏఎస్ఐ సుబ్బయ్య. పోలీసులు చెన్నయ్య నూరు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# కేబినెట్ లెక్కల్లో బొత్సా, గంట

**విశాఖపట్టణం :** ఆలూ లేదు.. చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టు ఉంది ఏపీలో ఇద్దరు నేతల పరిస్థితి. ఒకవైపు పోలింగ్ ప్రక్రియ పూర్తయింది. జూన్ 4న ఫలితాలు ప్రకటించనున్నారు. అందరూ రిలాక్స్ గా ఉండగా.. ఆ ఇద్దరు నేతలు మాత్రం రాజకీయ వేడి పెంచుతున్నారు. ప్రశాంతతకు భంగం కలిగిస్తున్నారు. గెలుపు పై ధీమాతో పాటు ఏకంగా తమ నేతలు ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు చెప్పుకొస్తున్నారు. దీంతో ఒక రకమైన గందరగోళానికి కారణం అవుతున్నారు మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు లు.ఏపీలో రాజకీయ ప్రకంపనలు రేగుతున్నాయి. ఇప్పటికే పోలింగ్ పూర్తయింది. ఓటర్ తీర్పు ఈవీఎంలలో ఉంది. జూన్ 4న వెల్లడి కానుంది. ఇంతలో నేతల ప్రకటనలు చూస్తుంటే అతిగా ఉన్నాయి. జూన్ 9న విశాఖలో సీఎంగా జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని మంత్రి బొత్స ప్రకటించారు. ఫలితాలు వచ్చిన తర్వాత అందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తవుతాయని చెప్పుకొచ్చారు. అదే సమయంలో టిడిపికి చెందిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సైతం చంద్రబాబు జూన్ 9న సీఎం గా ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రకటించారు. దీంతో ఒకప్పటి మిత్రులు, ఇప్పటి రాజకీయ ప్రత్యర్థులు భిన్న ప్రకటనలు చేయడంతో ఏపీ రాజకీయాల్లో ఒక సంచలనంగా మారింది. గెలుపు వరకు ధీమా కనబరుస్తున్న నేతలు.ప్రమాణస్వీకారాల జోలికి మాత్రం వెళ్లలేదు. అయితే ఈ ఇద్దరు నేతలు ఏకంగా అధికారంలోకి వస్తామని.. తమ నేతలు సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని తేల్చి చెప్పడం విశేషం.ప్రస్తుతం చీపురుపల్లి అసెంబ్లీ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా బొత్స పోటీ చేస్తున్నారు. భీమిలి అసెంబ్లీ సీట్లు నుంచి చివరి నిమిషంలో టికెట్ దక్కించుకున్న గంటా శ్రీనివాసరావు టిడిపి అభ్యర్థిగా బరిలో దిగారు.వాస్తవానికి చీపురుపల్లిలో బొత్స పై గంటా శ్రీనివాసరావు పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. కానీ గంటా కోరిక మేరకు భీమిలి స్థానాన్ని ఖరారు చేశారు చంద్రబాబు. అయితే పోలింగ్ తర్వాత ఈ ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం గమనార్హం. ఇద్దరు ఒకేసారి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. మధ్యలో బొత్స కు పరాజయాలు పలకరించాయి. కానీ గంటా శ్రీనివాసరావు మాత్రం వరుస విజయాలతో ముందుకు సాగుతున్నారు.అయితే ఎప్పుడు లేని విధంగా ఇప్పుడు ఈ ఇద్దరు మిత్రులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు.

జూన్ 9న చంద్రబాబు సీఎం గా ప్రమాణ స్వీకారం చేస్తారని గంటా శ్రీనివాసరావు జోష్యం చెప్పారు. బొత్స సత్యనారాయణ ఇంకో అడుగు ముందుకేసి? విశాఖ నగరంలో జూన్ 9న జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని తేల్చి చెప్పారు. మాజీ మంత్రి హోదాలో గంటా శ్రీనివాసరావుకు ఆహ్వానం పంపుతామని.. తప్పకుండా హాజరుకావాలని కౌంటర్ ఇచ్చారు. అయితే రాష్ట్రంలో ఏ ఇతర సీనియర్ నేతలు ఫలితాలపై పెద్దగా మాట్లాడటం లేదు. కానీ ఈ ఇద్దరు నేతలు మాత్రమే ఏకంగా ప్రమాణస్వీకారాలపై వ్యాఖ్యానించడం విశేషం.

# విజయసాయి... ఎక్కడ

**నెల్లూరు :** ఈమధ్య విజయసాయిరెడ్డి పెద్దగా కనిపించడం లేదు. పోలింగ్కు ముందే ఆయన ఎవరికీ అందుబాటులో లేకుండా పోయారు. ఎప్పుడు జగన్ విదేశీ పర్యటన చేసినా వెంట విజయసాయిరెడ్డి ఉండేవారు. కానీ కనీసం ఎయిర్పోర్ట్ కు వచ్చి సాగనంపలేదు కూడా. గన్నవరం ఎయిర్పోర్ట్ కు వచ్చి చాలామంది నేతలు జగన్ దంపతులకు వీడ్కోలు పలికారు. ఆ జాబితాలో విజయ సాయి రెడ్డికి చోటు లేకుండా పోయింది.జగన్ సీఎం అయిన తర్వాత చాలా సార్లు విదేశీ పర్యటన చేశారు.కుటుంబ సమేతంగా వెళ్లేవారు. వెంట విజయసాయిరెడ్డి వెళ్లేవారు. కానీ జగన్ వెళ్లిన దేశానికి వెళ్లేవారు కాదు. ఆ పక్క దేశానికి వెళ్లి జగన్ పర్యటనను పర్యవేక్షించేవారు. కానీ ఈసారి విజయసాయిరెడ్డి జాడ లేకుండా పోయింది. కనీసం ఆయన చడీ చప్పుడు కూడా లేదు. నెల్లూరులో ఎంపీగా పోటీ చేసిన ఆయన పోలింగ్ ముగిసిన తర్వాత ఎవరికీ అందుబాటులో లేకుండా పోయారు. తనను బలవంతంగా జగన్ ఎంపీగా పోటీ చేయించారని విజయ సాయి లో ఒక రకమైన అసహనం ఉండేది.సన్నిహితులు వద్ద ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసేవారు. ఇక్కడ కీలక నేతగా ఉన్న వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి టిడిపిలోకి వెళ్లిపోయారు. ఆయనను తట్టుకోవడానికి విజయసాయిరెడ్డిని బలవంతంగా తెరపైకి తెచ్చారు. అయితే నెల్లూరులో సీన్ అర్థం అయిన విజయసాయి ముందుగానే చేతులెత్తేశారు. ఎమ్మెల్యేలు గెలిస్తే తాను గెలుస్తాను.. లేకుంటే తాను ఓడిపోతానన్న నిర్ణయానికి వచ్చారు.జగన్ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు విజయసాయిరెడ్డి అని ప్రచారం జరుగుతోంది. ఎన్నికల అనంతరం విజయసాయిరెడ్డి అస్సలు కనిపించలేదు. వైసిపి కార్యాలయానికి కూడా వెళ్లలేదు. జగన్ వెంట కూడా కనిపించడం లేదు. ప్రస్తుతం జగన్ వెంట బొత్స, పెద్దిరెడ్డి లాంటి వాళ్లు మాత్రమే కనిపించారు. అయితే ఈ పరిణామాల వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానాలు ఉన్నాయి. ఒకవేళ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి ఎదురైతే మాత్రం.. విజయసాయిరెడ్డి ఎపిసోడ్ కీలకంగా మారుతుంది అన్న ప్రచారం జరుగుతోంది. గతంలో కూడా విజయసాయిరెడ్డి కొద్దిరోజుల పాటు పార్టీకి దూరమయ్యారు. తారకరత్న మరణంతో చంద్రబాబుకు సన్నిహితంగా గడిపారు. ఆ సమయంలో విజయసాయిరెడ్డి పై వైసీపీలో అనుమానాలు పెరిగాయి. కానీ అటు తరువాత ఎదురైన పరిణామాలతో జగన్ విజయసాయిరెడ్డిని దగ్గరకు చేర్చుకున్నారు. కానీ వారి మధ్య గ్యాప్ అలానే ఉంది. ఒకవేళ వైసీపీ ఓడిపోతే మాత్రం విజయసాయిరెడ్డి తన ప్రతాపాన్ని చూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## గంగమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సికే బాబు

చిత్తూరు చిత్తూరు నడివీధి గంగమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు తెలిపారు. చిత్తూరు నగరంలో ప్రసిద్ధి చెందిన గంగ జాతరను ఈనెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్నారు. పట్టణం నడిబొడ్డులోని బజారు వీధిలో కొలువు తీరనున్న అమ్మవారి విగ్రహ ఏర్పాట్లను ఆదివారం మాజీ ఎమ్మెల్యే సీకే బాబు పరిశీలించారు. అమ్మవారికి అలంకరించే ఆభరణాలను ప్రదర్శించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ సమన్వయంతో జాతర నిర్వాహక బృందం ఏర్పాట్లను చేపడుతోంది.

# పవన్ పొలిటికల్ కేరీర్...

**కాకినాడ** సినిమా కెరియర్ పీక్స్ లో ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్ జనసేన అనే పార్టీని పెట్టాడు. అయితే పవన్ కళ్యాణ్ కి సినిమాల్లో చాలా డబ్బులు వచ్చేవి అయినప్పటికీ తను ఆ డబ్బులన్నింటిని వదిలేసి, జనానికి సేవ చేయాలనే ఒకే ఒక ఉద్దేశ్యంతో ఆయన 'జనసేన ' అనే పార్టీ పెట్టి జనాల్లోకి అడుగు పెట్టాడు. ఇక అందుకే ఈ పార్టీ ద్వారా ప్రజల గొంతుకు గా మారి వాళ్ళకి ఏదైనా కష్టం వస్తే మాట్లాడుతూ ప్రభుత్వం పైన పోరాటం చేస్తూ వస్తున్నాడు.అయితే పవన్ కళ్యాణ్ జనసేన అనే పార్టీ పెట్టినప్పుడు ఆయన నిజంగా ఒకటే లక్ష్యం గా పెట్టుకున్నాడు. ఇక ఎప్పటికైన తను అధికారంలోకి వచ్చి జనానికి మంచి చేయాలని కోరుకున్నాడు. ఇక 2019 వ సంవత్సరంలో పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయాడు. అయినప్పటికీ తను ఎక్కడా కూడా తన ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా పార్టీ క్యాడర్ ని కాపాడుకుంటూ అపోజిషన్ పార్టీగా ఉంటూ ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ వస్తున్నాడు. ఇక ఈ క్రమంలోనే తన పార్టీని బలోపేతం చేసుకొని ఎదుగుతున్నాడు అనుకున్న క్రమంలోనే ఆయన ఈసారి తెలుగుదేశం, బిజెపి కూటమితో కలిసి పోటీ చేశాడు. ఇదంతా చూస్తుంటే పవన్ కళ్యాణ్ ఎందుకోసం పొలిటికల్ ఎంట్రీ ఇచ్చాడు. అధికారం తను దక్కించుకుంటే ప్రజలకు సేవ చేయవచ్చని రాజకీయ రంగంలోకి అడుగుపెట్టాడు.మరి ఇప్పుడు ఆయన ఏం చేస్తున్నాడు అని ఆయన మీద కొన్ని విమర్శలైతే చేస్తున్నారు. ఎందుకంటే పవన్ కళ్యాణ్ ఎజెండా ఏదైనా కూడా ఆయనను సీఎంగా చూడాలని ఆయనను అభిమానించే వాళ్ళు ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఆయన ఒక్కసారి సీఎం అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు మారిపోతుందని నమ్మే వాళ్ళు చాలామంది ఉన్నారు. మరి ఇలాంటి క్రమంలో ఈ కూటమితో పోటీ చేస్తే వీళ్ళు ఇప్పుడు గవర్నమెంట్ ఫామ్ చేసిన చంద్రబాబు నాయుడు సీఎం అవుతాడు. పవన్ కళ్యాణ్ కి డిప్యూటీ సీఎం లేదంటే మంత్రి పదవి ఇచ్చే అవకాశాలైతే ఉన్నాయి.ఇదంతా చూస్తున్న సినీ రాజకీయ మేధావులు సైతం ఒక మంత్రి పదవి పొందడానికి పవన్ కళ్యాణ్ ఇంతలా కష్టపడాల్సిన పని లేదు కదా..ఆయనకున్న క్రేజ్ కి ఆయన ఏ పార్టీకి సపోర్ట్ చేసిన ఈజీగా తనకు మంత్రి పదవి అయితే వస్తుంది. దాని ద్వారా ప్రజలకు సేవ చేయొచ్చు అంటూ ఆయన పైన కొంతమంది నెగిటివ్ గా ప్రచారం అయితే చేస్తున్నారు. మరి కొంతమంది అయితే పవన్ కళ్యాణ్ ఏ ఉద్దేశ్యంతో పార్టీని పెట్టాడు ఇప్పుడు ఎటు వైపు వెళ్తున్నాడు అని కామెంట్లు కూడా చేస్తున్నారు

# అమ్మో... జగన్ ఖర్చు అంతా

## - గంటకు 12 లక్షలు - అధికారులకు రెండు కోట్లు

**విజయవాడ :** సీఎం జగన్ తరచూ తాను పేద వాడినని చెబుతుంటారు. పెత్తందారులతో పోరాడుతున్నానని పదేపదే మాట్లాడుతుంటారు. కనీసం తన వద్ద ఫోన్ కూడా లేదని ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. అయితే ఇప్పటికే జగన్ పేదతనంపై సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే నడుస్తోంది. పెత్తందారు నేలపైన, పేదవాడు విమానాల్లో అంటూ సోషల్ మీడియాలో పోస్టులు వెలుస్తున్నాయి. ఏపీలో పోలింగ్ ముగిసిన నేపథ్యంలో.. సీఎం జగన్ విదేశీ పర్యటనకు వెళ్లారు. కుటుంబ సమేతంగా యూరప్ లో పర్యటించనున్నారు. దాదాపు రెండు వారాలపాటు వేసవి విడిది చేయనున్నారు. అయితే ఇది పూర్తిగా వ్యక్తిగత పర్యటన అని చెబుతున్నా.. ఈ రాష్ట్రానికి సీఎంగా ఆయన రక్షణ కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి. దీంతో ఇది విపక్షాలకు ప్రచారాస్త్రంగా మారే అవకాశం కనిపిస్తోంది. విదేశీ పర్యటనకు జగన్ కుటుంబ సమేతంగా బయలుదేరి వెళ్లిన సంగతి తెలిసిందే. ఆయన తిరిగి జూన్ 1 రాష్ట్రానికి రానున్నారు. అయితే జగన్ విదేశీ పర్యటనకు వెళ్లిన విమాన ఖర్చు వివరాలు ఇప్పుడు చర్చకు దారితీస్తున్నాయి. విస్టా జెట్ కంపెనీకి చెందిన బొంబార్డియర్ 7500 అనే విలాసవంతమైన ప్రత్యేక విమానంలో ఆయన పర్యటనకు వెళ్లారు. దాని ఖర్చు గంటకు అక్షరాలా 12 లక్షల రూపాయలు. ఒకరోజు ముందుగానే ఆ విమానం గన్నవరం ఎయిర్పోర్ట్ కు చేరుకుంది. గంటకు 12 లక్షల రూపాయలు ఖర్చు చేసే జగన్ పేదవాడా? పెత్తందారా? అని సోషల్ మీడియాలో ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి.మరోవైపు సీఎం జగన్ కు రక్షణగా నలుగురు అధికారులు ఇప్పటికే లండన్ వెళ్లినట్లు తెలుస్తోంది. వారికి విమాన టిక్కెట్లు, వసతి, ఇతరత్రా ఖర్చులు కలిపి కోటిన్నర కు పైగా ఖర్చు అవుతున్నట్లు తెలుస్తోంది. సీఎం జగన్ వ్యక్తిగత పర్యటన అయినా.. ఆయన కుటుంబం వరకు ఆయనే భరించినా.. భద్రతా సిబ్బంది ఖర్చు మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది. అన్నింటికీ మించి ఎన్నికల్లో తాను పేదనని చెప్పుకునే జగన్.. విమానానికే గంటకు 12 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చేజేతులా ఆయన విపక్షాలకు విమర్శనాస్త్రాలు అందించినట్లు అవుతోంది. మరో వైపు ఈ విమానం లండన్ చేరుకున్నాక.. రన్వేపై ఆగిన తర్వాత ఎవరో ఫోటో తీశారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆలీ కలర్ రంగు, రెడ్ టేప్ తో ఉన్న ఈ విమానం నుంచి సీఎం జగన్ కిందకు దిగుతున్న దృశ్యం స్పష్టంగా కనిపించింది. అయితే వెంట మందీ మార్బలం ఏది కనిపించకపోవడం విశేషం. జగన్ తన చేతిలో రెడ్ కలర్ లో ఉన్న ఒక స్వెటర్ను తీసుకుని విమానం నుంచి కిందకు దిగిన దృశ్యం మాత్రం కనిపించింది. అప్పటికే లండన్ వెళ్లిన భద్రత సిబ్బంది ఆయనను అనుసరించడం.. వారు సమకూర్చిన కారులో వెళ్లిపోవడం జరిగిపోయింది.సీఎం జగన్ తో పాటు సతీమణి భారతి, కుమార్తెలు హర్ష, వర్షాలు ఉన్నారు. రెండు వారాల పాటు వీరు లండన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ లో గడపనున్నారు. కాగా లండన్ విమానాశ్రయంలో జగన్కు ఘన స్వాగతం లభించింది. జగన్ ను చూసేందుకు లండన్ లోని వైసీపీ అభిమానులు, కార్యకర్తలు, ఎన్నారై విభాగం నాయకులు పెద్ద ఎత్తున విమానాశ్రయానికి రావడం గమనార్హం. జగన్ కుటుంబం నాలుగు రోజులపాటు లండన్ లోనే గడపనుంది. తరువాత స్విట్జర్లాండ్ వెళ్లనుంది. అటు తరువాత ఫ్రాన్స్ కు వెళ్లి.. కొద్దిరోజుల పాటు విడిది చేసి ఏపీకి రానున్నట్లు సమాచారం.

# నేతల విదేశీ బాట

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ప్రస్తుతం స్తబ్దుగా ఉన్నాయి. మొన్నటిదాకా మైకులు హోరెత్తేలా ప్రసంగించిన వారంతా.. ఇప్పుడు మౌనంగా ఉన్నారు. అందరూ జూన్ 4 ఎప్పుడు వస్తుందా.. ఆ రోజు ఏపీ అసెంబ్లీ ఫలితాలు ఎలా ఉంటాయా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ లోగా.. కొంతమంది నేతలు రిలాక్స్ కోసం విదేశాలకు వెళ్లిపోతున్నారు. ఈ క్రమంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆల్రెడీ లండన్ వెళ్లిపోయారు. ఇప్పట్లో ఆయన తిరిగి రారు. లండన్ నుంచి బ్రిటన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ వెళ్లి ఆ తర్వాత ఈ నెల 31న ఏపీలోని తాడేపల్లికి వస్తారు. అందువల్ల జగన్ రెండు వారాల విదేశీ ట్రిప్ పెట్టుకున్నారని అనుకోవచ్చు.

జగన్ చెల్లి, ఌఖఅఅ చీఫ్ వైఎస్ షర్మిల కూడా విదేశాలకు వెళ్లినట్లు తెలిసింది. అమెరికాలో ఉన్న తన కొడుకు రాజారెడ్డి దగ్గరకు షర్మిల వెళ్లినట్టు సమాచారం. ఇటీవలే పెళ్లైన రాజారెడ్డి దగ్గరే.. షర్మిల తల్లి విజయలక్ష్మి కూడా ఉన్నారు. కొన్ని రోజులు అక్కడ ఉన్నాక.. జూన్ 2న విజయమ్మతో కలిసి షర్మిల ఇండియాకు వస్తారని తెలుస్తోంది.టీడీపీ అధినేత చంద్రబాబు కూడా అమెరికా వెళ్లారు. ఐతే.. ఆయన రిలాక్స్ కోసం కాకుండా.. హెల్త్ చెకప్ కోసం వెళ్లారని తెలిసింది. శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి యూఎస్‌కి సతీ సమేతంగా వెళ్లిన చంద్రబాబు.. వచ్చే వారం తిరిగి వస్తారని సమాచారం.

అటు కొడుకు నారా లోకేష్ కూడా కొన్ని రోజుల కిందట ఫ్యామిలీతో కలిసి అమెరికా వెళ్లారుఇలా కీలక నేతలంతా విదేశాలకు వెళ్తుంటే.. ఏపీ లోని ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు.. జూన్ 4 ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఈసారి ఏపీలో ఓ పరిణామం కనిపిస్తోంది. అటు వైసీపీ, ఇటు కూటమి పార్టీలు.. వేటికవే భారీ మెజార్టీ తమ సొంతం అని చెబుతున్నాయి. విశ్లేషకులు కూడా ఎటూ తేల్చలేకపోతున్నారు. రెండువైపులా ప్లస్సులూ, మైనస్సులూ చెబుతున్నారే తప్ప.. కచ్చితంగా గెలుపు ఎవరిది అనేది వారు కూడా అంచనా వెయ్యలేకపోతున్నారు. ఐతే.. ఎవరు గెలిచినా ఏపీకి మంచిదే అని కొందరు అంటున్నారు. ఈ కారణంగానే బెట్టింగ్స్ కూడా జోరుగా సాగుతున్నాయి. చూద్దాం ఏం జరుగుతుందో!

# రోజాపై చర్చోపచర్చలు

**తిరుపతి :** మంత్రి ఆర్కే రోజా గెలుస్తారా.. ఓడిపోతారా..? ఇప్పుడు రాష్ట్రంలో సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. మరీ ముఖ్యంగా గెలుపానన్న ఉత్సాహము ఆమెలో కనిపించడం లేదని క్యాడర్ భావిస్తోంది. ముఖ్యంగా ఎన్నికల పోలింగ్ రోజే వైసీపీ నేతలే సైకిల్ కి ఓటు వేయమంటూ ప్రచారం చేస్తారని మాట్లాడటం.. ఆమెలో భయానికి కారణమని భావిస్తున్నారు. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలున్నట్లు నగరిలో ఫైర్ బ్రాండ్ రోజా ఎందుకు డీలపడింది. తన ఓటమి గురించి ఎందుకు మాట్లాడుకుంటారు అనేది చర్చగా మారింది.ఆంధ్రప్రదేశ్ లోని సెలబ్రిటీ నియోజకవర్గాల్లో ఒకటి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నగరి నియోజకవర్గం. టీడీపీ కంచుకోట లాంటి నియోజకవర్గంలో రెండు సార్లు రోజా గెలిచారు. మరి ఈ సారి గెలుస్తారా అంటే ఆరు నెలల ముందు నుంచే డివైడ్ టాక్ ప్రారంభమయింది. అసలు టిక్కెట్ విషయంలోనే రోజాపై పెద్ద ఎత్తులో చర్చ నడిచింది. కానీ టికెట్ దక్కించుకుని పోటీలో నిలబడారు. ఇప్పుడు నెక్స్ ఆమె గెలుస్తారా లేదా అన్న టాక్ విపరీతంగా నడుస్తోంది. అందులో ఆమె క్యాడర్ లోనూ, రోజా ఫేస్ లోనూ ఎక్కడా గెలుపు ధీమా కనిపించడం లేదంట.2019 ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రోజా రూటు మార్చింది. అప్పటివరకు పార్టీకి అండదండలుగా ఉన్న నేతలను అధికారానికి దూరం చేసింది. అదే సమయంలో కుటుంబ సభ్యులకు తెరపైకి తెచ్చి.. పదవులు అప్పజెప్పింది. స్థానిక సంస్థలు ఎన్నికల్లోనూ సీనియర్ నాయకులను కాదని తన సొంత మనుషులని టీడీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇచ్చి పదవులు కట్టబెట్టారు రోజా. దీంతో వైసీపీలో అసమ్మతి నాయకులు ఎక్కడ తమ సమ్మతిని దాచుకోకుండా ఆమెకు వ్యతిరేకంగా పనిచేస్తామని బాహాటంగానే ప్రకటించారు.తన సినీ గ్లామర్ తో పాటు జగన్ సంక్షేమ పథకాలు తనను గట్టెక్కిస్తాయని రోజా భావిస్తున్నారు. మరోవైపు నగర నియోజకవర్గం లో తమిళ ఓటర్లు తన భర్త ద్వారా తనను ఆదరిస్తారనే భావనతో ఉండగా.. రోజాకు చేనేత సామాజిక వర్గం మొత్తం దూరమైంది. అందుకు కారణం? పవర్ లూమ్ కార్మికులకు విద్యుత్ బిల్లుల శాపంగా మారడం. దీంతో వారు బాహాటంగా వైసిపి ప్రభుత్వాన్ని ,రోజాను వ్యతిరేకించారు. ముఖ్యంగా చేనేత కార్మికులంతా చెన్నై వెళ్లి క్యాటరింగ్ కార్మికులుగా మారారు.రోజా నోటి దురుసు కూడా పార్టీకి ఇబ్బందిగా మారింది అనేది బహాటంగానే చెప్పుకుంటారు. ప్రతి విషయంలో టీడీపీ అధినేతను ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేయడానికి నగరిలో చాలామంది మధ్యతరగతి వర్గాన్ని ఆమెకు దూరం చేసిందని చెప్పొచ్చు. చంద్రబాబు నాయుడుకి ఉన్న ఇమేజ్ కూడా ఆమెకు వ్యతిరేకంగా మారింది. చంద్రబాబు అరెస్టు సమయంలో టపాసులు కాల్చి డాన్సులు చేయడం ఆమె పై ఉన్న వ్యతిరేకతను మరింత పెంచింది. ఇక గత ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ కుటుంబం విభేదాలు ఆమెకు సాయపడ్డాయి. కానీ ఈసారి వారి కుటుంబ సభ్యులు సైలెంట్ గా ఉండడం తో గాలి భాను కు ఈ అంశం ప్లస్ అయిందనే టాక్ నడుస్తోంది.ఎన్నికల సమయంలో ఒకేసారి సీనియర్ నాయకులు మొత్తం వైసీపీ నుంచి టీడీపీలోకి చేరడంతో ఆ ఓటు బ్యాంకు అంతా టీడీపీ కి సహకరించిందని తెలుస్తోంది. దీంతో రోజా ఓటమి ఖాయం అన్నట్లు నియోజవర్గంలో ప్రచారం జరుగుతోంది. మొత్తం మీద 2014లో కేవలం 8 వందలు, 2019లో 2000 ఓట్ల మెజార్టీతో గెలిచిన రోజా.. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పట్టించుకోవడంలేదని విమర్శలు కూడా ఉన్నాయి.

టూరిజము శాఖామంత్రిగా ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ఉన్న జలపాతాలను కనీసం అభివృద్ధి చేయలేదని స్థానికులు అంటున్నారు.మొత్తం మీద బలమైన మొదలయ్యారు సామాజిక వర్గం నాయకులు దూరంకావడం, స్థానికంగా నియోజకవర్గంలోనే వైసీపీ నాయకుడు వ్యతిరేకించడం ఆమె ప్రస్తుత పరిస్థితి కారణమంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు గాలి భాను ప్రకాష్ కుటుంబాన్ని సైతం వదిలి నియోజకవర్గంలోనే నిరంతరం ఉండడం అతనికి ప్లస్ అయింది. మరోవైపు భాను ప్రకాశ్ మీద దాడి చేయించడం, గాలి ముద్దు కృష్ణమనాయుడు వారసుడు కావడం, ప్రజల అండదండలు ఉండటం టీడీపీ అభ్యర్థికి ప్లస్ అయింది. మొత్తం మీద జిల్లాలో ఎవరు గెలిచినా గెలవకపోయినా రోజా ఓటమి మాత్రం ఖాయమంటున్నారు నగరి ప్రజలు. చూడాలి మరి ఫలితాలు ఏం తేలుస్తాయో.

# జూన్ 4న జరిగే కౌంటింగ్‌కు ముందు ఉత్కంఠ

## - గెలుపు ఓటముల పై బేరీజు - చర్చలపై చర్చలు చేసుకుంటున్న నేతలు

**విజయవాడ** అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం స్ట్రాంగ్ రూముల్లోని ఈవీఎంల్లో నిక్షిప్తమైంది. గెలుపోటములపై పార్టీలు, అభ్యర్థులు ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నారు.ఉమ్మడి జిల్లాలలో మూడుపార్లమెంట్ పరిధిలోని 21 అసెంబ్లీ నియోజకవర్గాలు, అందుబాటులో ఉన్న పోలింగ్ కేంద్రాల వారీగా ఎక్కడ ఎన్ని ఓట్లు పడే అవకాశముందని అంచనా వేసుకుంటున్నారు. ఏ ప్రాంతంలో బలంగా ఉన్నాం,ఎక్కడ పార్టీకి ప్రతికూల పరిస్థితులున్నాయన్న దానిపై ఇప్పటికే అవగాహన ఉన్న పార్టీల నేతలు,ఆయా ప్రాంతాల్లో ఎంత పోలింగ్ బట్టి అది ఎవరికి లాభం,ఎవరికి నష్టం అన్నది బేరీజు వేసుకుంటున్నారు ఎవరు గెలుస్తారు... విజయావకాశాలున్నాయా...ఏ వర్గం ఓట్లు ఎవరికి అనుకూలం. ఇదే ఇప్పుడు ఉమ్మడి జిల్లాలలో జరుగుతున్న ప్రధానచర్చ. పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు అంచనాల్లో మునిగి తేలుతున్నారు. పార్లమెంటు పరిధిలోని ఆయా నియోజకవర్గాల వారీగా పోలైన ఓటింగ్ శాతం ఆధారంగా లెక్కలేస్తున్నారు. గెలుపోటముల విషయంలో బేరీజు వేసుకుంటున్నారు. ఓవైపు పైకి గెలుస్తామని ధీమాను వ్యక్తం చేస్తున్నా... లోపల మాత్రం జూన్ 4న వెలువడే ఫలితాలపైనే ఆశలు పెట్టుకుంటున్నారు. ఆయా నియోజకవర్గాల్లో హోరాహోరీగా కొనసాగించిన ఎన్నికల ప్రచారం మొదలు పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్ల తీరును బట్టి ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడుతాయనే అంచనాలతో ఓట్ల లెక్కలేస్తున్నారు. కూడికలు తీసివేతలతో గెలుపు అంతరాన్ని నిర్ణయిస్తున్నారు. మరోవైపు సోషల్ మీడియాలో వచ్చిన ఎగ్జిట్ పోల్స్ కొంత మందిలో ఆశలు నింపగా మరికొందరిని నిరాశ పరిచాయి.

### ఎవరి లెక్కలు వాళ్లవే....

ఉమ్మడి జిల్లాలలోని 21 నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల నాయకులు తమకే విజయావకాలున్నాయని చెప్పేస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీల వారీగా వచ్చిన ఓట్లను పరిగణలోకి తీసుకుంటూనే ఈసారి ఏ గ్రామాలు, డివిజన్లలో ఎవరికి ఓట్లు పెరిగాయి, తగ్గాయి అని విశ్లేషించుకుంటున్నారు. ఊరువాడల్లో ఎక్కడా ఇద్దరు గూమిగూడినా.. ఏ నాయకుడిని పలకరించినా ఎవరు గెలుస్తారనే దానిపైనే చర్చ జరుగుతోంది. ఫోన్లలో సన్నిహితులు, ఇతర కార్యకర్తలను పలకరిస్తూ గెలుపు ఓటముల గురించే ఆరా తీయడం వినిపిస్తోంది. ఏ వర్గం వారు తమకు అనుకూలంగా ఓటు వేసే అవకాశముందని తెలుసుకుంటూనే ఎవరు ప్రతికూలంగా వ్యవహరించారనే విషయాలపై అనుచరులతో ముఖ్య నాయకులు చర్చిస్తున్నారు. ఫలితాల తీరుపై అంచనాలను రూపొందిస్తున్నారు.

### ప్రధాన రాజకీయ పార్టీల మధ్య పోటీ....

ఉమ్మడి జిల్లాలలో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య పోటీ నెలకుంది. ఎవరు ఎవరి విజయావకాశాల్ని దెబ్బతిస్తారనే చర్చ ఊపందుకుంది. ముఖ్యంగా మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు విజయం తమదంటే తమదేనని నాయకులకు భరోసా ఇస్తున్నారు. కార్యకర్తల్లోనూ ధైర్యాన్ని నింపే విధంగా ముఖ్య నాయకులు మాట్లాడుతున్నారు. జూన్ 4వ తేదీ ఫలితాల దాకా వేచి చూద్దామని చెబుతూనే నాయకుల్లో ఆశావాహ దృక్పథాన్ని పెంచుతున్నారు.

### ఎక్కడెక్కడ తారుమారు....

పోలింగ్ శాతం అనుకున్నంతగా పెరుగకపోవడంతో పాటు తగ్గిన పోలింగ్ సరళి ఎవరిని ఇబ్బంది పెడుతుందనే విషయమై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఉమ్మడి జిల్లాలలో పిఠాపురం నియోజకవర్గంలోనే గత ఎన్నికల్లో కంటే కాస్త మెరుగైన ఓటింగ్ పడింది. మిగతా నియోజకవర్గాల్లో పోలింగ్ స్వల్పంగా పెరిగింది.
దీంతో అన్ని పార్టీలు ఆయా పోలింగ్ కేంద్రాల వారీగా నమోదైన ఓట్ల ఆధారంగా లెక్కలేస్తున్నాయి. ఓటింగ్ శాతాన్ని బట్టి తమ అభ్యర్థికి పడే అవకాశమున్న ఓట్లు, ప్రత్యర్థులకు లభించే మద్దతుపై అవగాహనకు వస్తున్నారు.
గత ఎన్నికల్లో పార్టీలకు వచ్చిన ఓట్లతో పోలిస్తే ఈసారి మనకు ఎక్కడ బలం పెరిగింది, ఎక్కడ తగ్గిందనే విషయమై అంచనా వేసుకుంటున్నారు. మొత్తంగా ఎవరికి వారుగా విజయావకాశాలపై విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నప్పటికీ ఈవీఎం బ్యాలెట్లో నిక్షిప్తమైన ఓట్లు మాత్రం అసలు గుట్టును జూన్ 4న తేల్చనున్నాయి. దీంతో తుది తీర్పు వెల్లడయ్యే సమయం కోసం అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, మంగళవారం 21, మే 2024

# కవిత బ్యాడ్‌లక్ కంటిన్యూ

వర్చువల్‌గా రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి ఆమె రిమాండ్‌ను జూన్ 3 వరకు పొగడిస్తూ తీర్పును వెలువరించారు. లిక్కర్ స్కాం కేసులో సీబీఐ, ఈడీ తనపై నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ఇప్పటికే రౌస్ అవెన్యూ కోర్టు కొట్టేసిన సంగతి తెలసిందే. ఈ నెల 6న ఆమె పిటిషన్లు కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ఈ కేసులో కవితదే కీలక పాత్ర అని ఆమెకు బెయిల్ ఇస్తే సాక్ష్యులను ప్రభావితం చేసి ఆధారాలను తారమారు చేసే అవకాశం ఉందని ఈడీ అధికారులు న్యాయస్థానానికి తెలిపారు. ఆమెపై ఛార్జిషీట్ కూడా దాఖలు చేశారు. కవితతో పాటు మరోనలుగురిపై ఈడీ అధికారులు ఛార్జిషీట్లు దాఖలు చేశారు.

# కాంగ్రెస్ సర్కార్ హామీలు అమలు చేయగలదా.?

### కేంద్రంలో అధికారంపై రేవంత్ ఆశలు..

కేంద్రంలో కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందనా ఆశతో తెలంగాణ సీఎం రేవంత్ ఉన్నారు. ఆ ధీమాతోనే ఆగస్టు 15లోగా రైతులు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారని తెలుస్తోంది. కేంద్ర మేనిఫెస్టోలో కూడా రుణమాఫీ హామీ ఉన్న నేపథ్యంలో కేంద్రం దానిని అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం తప్పుతుందని భావిస్తున్నారు. అదే జరిగితే మిగతా గ్యారంటీలు అమలుకు ఇబ్బంది ఉండదని లెక్కలు వేస్తున్నట్లు తెలుస్తోంది.

### అధికారంలోకి రాకుంటే..

కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాని పక్షంలో పంట రుణాల మాఫీతోనే ఈ ఏడాది సరిపుచ్చే అవకాశం ఉంది. పింఛన్ల పెంపు, మహిళలకు ఆర్థికసాయం, ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల సాయం, ధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా రూ.12 వేలకు పెంపు అమలు చేసే అవకాశం లేదని తెలుస్తోంది.

### త్వరలో మంచి రోజులు, మోదీ ఇంటికి వెళ్లే రోజులు వచ్చాయి

ఆశాభావం వ్యక్తం చేశారు. విపక్ష కూటమి అధికారంలోకి వస్తే ఢిల్లీకి పూర్తి రాష్ట్ర హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారు. తాము ఢిల్లీలో పాఠశాలలు, ఆసుపత్రులను మెరుగుపరిచామన్నారు. శాంతిభద్రతలు మాత్రం దారుణంగా ఉన్నాయని, లెఫ్టినెంట్ గవర్నర్ కనుసన్నల్లో నడిచే ఢిల్లీ పోలీసులు తమ మాట వినడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే జూన్ 4 తర్వాత ఢిల్లీ పోలీసులు ప్రజల మాటకు తలవంచక తప్పదని వ్యాఖ్యానించారు. 'ఈరోజు సునీత కూడా నా వెంట ఉంది. నేను ఇక్కడ లేనప్పుడు అన్నీ ఆమే చూసుకుంది. జైల్లో ఉన్నప్పుడు నన్ను కలవడానికి వచ్చేది. ఆమె ద్వారా నా ఢిల్లీవాసుల యోగక్షేమాలు అడిగి తెలుసుకునేవాడిని. సందేశాలను ఆమె ద్వారా పంపించేవాడిని. ఈమె ఝాన్సీరాణి వంటి వారు' అని ఢిల్లీలోని గాంధీ నగర్ నియోజకవర్గంలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో అన్నారు.

# ధాన్యానికి రూ.500 బోనస్

తీసుకోవాలని సీఎం ఆదేశించినట్టు తెలిపారు. ఈ మేరకు నేటి నుంచి జిల్లా కలెక్టర్లు, అధనపు కలెక్టర్లు, అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని ఆదేశించారు. కాగా ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ధాన్యంపై రూ.500 బోనస్ ఇచ్చేందుకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిపారు. అయితే వచ్చే సీజన్ నుంచి సన్నవడ్లకు మద్దతు ధరపై 500 రూపాయల బోనస్ ఇవ్వాలని మంత్రి వర్గం నిర్ణయించినట్టు వెల్లడించారు.రాష్ట్రంలోని పాఠశాలు, గురుకులాల్లో సన్న బియ్యం సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా అందుకు పక్కరాష్ట్రాల నుంచి సన్నబియ్యాన్ని దిగుమతి చేసుకోవటం తగ్గించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రంలోనే రైతులు పండించే సన్నబియ్యాన్నే కొనుగోలు చేసి సరఫరా చేయనున్నట్టు పేర్కొన్నారు. కాగా ఏ ఏ రకాల సన్న వడ్లు కొనుగోలు చేయాలన్నది ప్రభుత్వం వెల్లడిస్తుందని తెలిపారు.ఇక రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలకు చాలా చోట్ల ధాన్యం తడిసిపోతుందని మంత్రి వెల్లడించారు. ఈ క్రమంలో రైతులు ఎవ్వరూ అధైర్యపడొద్దని తడిచిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. తడిచిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనాలని మంత్రి వర్గం నిర్ణయించినట్టు తెలిపారు. ఈ విషయంలో ఎవరు ఎన్ని చెప్పిన నమ్మొద్దని తెలిపారు. ఇక నకిలీ విత్తనాలు అమ్మేవాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. తెలంగాణలో నకిలీ విత్తనాల అమ్మకాలను పూర్తిగా నిర్మూలించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినట్టు తెలిపారు. రైతులందరూ ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. లూజు విత్తనాలు కొనొద్దని సూచించారు.

### కేబినెట్ భేటీ కీలక నిర్ణయాలివే

- సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్
- అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే సేకరించాలని నిర్ణయం
- ఎంఎస్పీ కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ చెల్లించకూడదని నిర్ణయం
- రాష్ట్రానికి అవసరమైన సన్న బియ్యం అంతా రాష్ట్రంలోనే సేకరిస్తామని మంత్రులు వెల్లడించారు
- నకిలీ విత్తనాల విక్రయదారులపై కఠిన చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణకు రూ. 600 కోట్లు కేటాయింపు
- అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ
- కాళేశ్వరం ప్రాజెక్టులో మరమ్మతులు చేయాలని నిర్ణయం
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై నిపుణుల కమిటీ సూచనలను అమలు చేయాలని నిర్ణయం

# తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

అనంతరం జూన్ 5 నాటికి రాయలసీమ మీదుగా ఏపీలోకి ప్రవేశించే ఛాన్స్ ఉందని వెల్లడించింది. ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురుస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు.

### తెలంగాణలో..

జూన్ 8 నుంచి 11 మధ్య నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించనున్నట్లు హైదర్బాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. సోమవారం నుంచి మరో 4 రోజులు వర్షాలు కురుస్తాయని రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ నెల 22న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లా వర్షపాతం నమోదు కావొచ్చని అన్నారు. అలాగే, ఈ నెల 23న ఖమ్మం, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడతాయని పేర్కొంది.

### ఏపీలో రాబోయే 5 రోజులు

ద్రోణి, ఆవర్తనం ప్రభావంతో ఏపీలో రాబోయే 5 రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, అనంతపురం, సత్యసాయి, వైఎస్సార్ కడప, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని అన్నారు. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30- 40 కి.మీల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని.. పిడుగులు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ఏపీలో పోలింగ్ అల్లర్లపై సిట్ నివేదిక

### రాష్ట్ర డీజీపీకి 150 పేజీల నివేదిక

ఏపీలో ఎన్నికల రోజు, తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై 150 పేజీల నివేదికను రాష్ట్ర డీజీపీకి సోమవారం అందించారు. తిరుపతి, అనంతపురం, పల్నాడు, జిల్లాల్లో 33 ఘటనలు నమోదైనట్లు సిట్ గుర్తించింది. సిట్ రిపోర్ట్ ప్రకారం అల్లర్లపై 33 కేసులు నమోదు కాగా, 12 మందిని అరెస్ట్ చేయగా.. మొత్తం నిందితులు 1370 మంది ఉన్నారు. 33 కేసులలో పల్నాడు జిల్లాలో 22 కేసులు, అనంతపురంలో 7 కేసులు, తిరుపతి జిల్లాలో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు అయినట్లు సిట్ తమ రిపోర్ట్‌లో పేర్కొంది.

స్థానికులు, పోలీసులను కూడా విచారించిన సిట్ బృందం, ఎఫ్ఐఆర్‌లలో కొత్త సెక్షన్లు చేర్చే విషయంపై సిఫార్సు చేశారు. కొత్తగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలా.? వద్దా.? అనే అంశంపై నిర్ణయం తీసుకున్నారు. హింసాత్మక ఘటనలు జరుగుతాయని తెలిసీ కొందరు నిర్లక్ష్యం చేశారన్న సిట్ బృందం పేర్కొంది. ఎన్నికల సమయంలో పోలీసులు స్థానిక నేతలతో కుమ్మక్కయ్యారని సిట్ బృందం అభిప్రాయపడింది. హింసాత్మక ఘటనలు జరుగుతున్నా నిర్లక్ష్యం వహించడమే అందుకు నిదర్శనమని రిపోర్టులో ప్రస్తావించారు. ఎన్నికల అనంతరం హింసాత్మక ఘటనలకు సంబంధించి కొందరు అధికారులపై కేసులు నమోదయ్యే అవకాశం ఉంది. ఏపీ సీఈవో ముఖేష్ కుమార్ మీనా, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్‌లకు సిట్ నివేదికను ఏపీ ప్రభుత్వం పంపనుంది. సిట్ టీమ్ నివేదిక ఆధారంగా ఈసీ తదుపరి చర్యలు తీసుకుంటుంది.

# 200 కోట్లకు కుచ్చుటోపీ

కంపెనీ. ఈ కుంభకోణంలో ఓ బ్యాంకులో జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న మహిళే కీలక పాత్ర పోషించినట్టు తెలుస్తోంది. నగరంలోని అబిడ్స్‌లో ఉన్న ఓ ప్రభుత్వ బ్యాంక్‌లో పని చేస్తున్న జనరల్ మేనేజర్ తన భర్తతో బ్యాంకు సమీపంలో శ్రీ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ ఓపెన్ చేపించింది. తమ బ్యాంక్‌కు వచ్చి డబ్బు డిపాజిట్ చేయాలనుకున్న వినియోగదారులను ఆకర్షించి అధిక వడ్డీ ఇప్పిస్తానంటూ వాళ్లందరినీ తన భర్త ఆఫీస్‌కు పంపించింది. తమ దగ్గర పెట్టుబడి పెడితే మార్కెట్‌లో ఉన్న వడ్డీ రేటు కంటే అధికంగా చెల్లిస్తామని నమ్మబలికి డిపాజిట్ల రూపంలో డబ్బులు వసూలు చేసింది ప్రియాంక ఎంటర్‌ప్రైజెస్ యాజమాన్యం. అంతేకాకుండా సంస్థ నుంచి ఏజెంట్లను కూడా నియమించుకుని మొత్తంగా 517 మంది దగ్గరి నుంచి ఏకంగా రూ.200 కోట్ల మేర డిపాజిట్లను సేకరించింది. కాగా ఇప్పుడు రాత్రికి రాత్రే అందిన కాడికి దండుకుని సంస్థ నిర్వాహకులు బోర్డు తిప్పేశారు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు తమకు న్యాయం చేయాలంటూ బషీర్‌బాగ్ సీసీఎస్ పీఎస్ వద్ద ఆందోళన చేపట్టారు. దాదాపు 517 మంది ఇప్పటి వరకు శ్రీ ప్రియాంక ఎంటర్‌ప్రైజెస్‌లో డిపాజిట్లు చేసినట్లుగా తెలుస్తోంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితుల కోసం గాలిస్తున్నారు.

# జగన్ 151 ప్లస్ ధీమా వెనుక ఆ రిపోర్ట్స్ కీలకం.?

గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు. తమకు వచ్చే సీట్లను ప్రశాంత్ కిశోర సైతం ఊహించలేరని చెప్పుకొచ్చారు. మరో అయిదేళ్లు ఇంత కంటే మంచి పాలన అందిస్తామని జగన్ చెప్పారు. ఇక జగన్ చెప్పిన లెక్కల పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. కానీ, టీడీపీ నుంచి సహజసిద్ధమైన కౌంటర్ కనిపించలేదు. టీడీపీ నేతలు కొందరు తమదే గెలుపు అని చెబుతున్నా జగన్ చెప్పిన లెక్క ఏంటనేదే ఇప్పుడు చర్చగా మారింది.

### జగన్ భారీ కసరత్తు

అయితే, వైసీపీ ముఖ్య నేతలు మాత్రం జగన్ ఈ ప్రకటన ఆషామాషీగా చేయలేదని చెబుతున్నారు. పోలింగ్ కు ముందే ఎగ్జిట్ పోల్, ఓటింగ్ సరళి, ఓటర్ల పల్స్ తెలుసుకొనేందుకు సీఎం జగన్ పూర్తిగా నేతలను సిద్దం చేసారు. వైసీపీకి రాజకీయంగా సహకారం అందిస్తున్న ఐప్యాక్, సొంత మీడియా సంస్థ, నిఘా వ్యవస్థతో పాటుగా మరో మూడు సర్వే సంస్థలను రంగంలోకి దించారు. మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సిబ్బందిని మోహరించారు. ప్రతీ కేటగిరిలో ఓటరు నాడి తెలుసుకొనేందుకు ఈ సిబ్బంది ప్రయత్నించారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక యాప్ ను వినియోగించారు. ఆ యాప్ ద్వారా ఓటరు తమ అభిప్రాయం వెల్లడించేలా సర్వే నిర్వహించారు. ఈ మొత్తం నివేదికలు మంగళవారం ఉదయం సీఎం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నాయి.

### జగన్ ధీమా వెనుక

ఐప్యాక్ తో సహా అన్ని సంస్థల ముఖ్యులతో జగన్ సమావేశమయ్యారు. ప్రతీ పోలింగ్ బూత్ నుంచి నియోజకవర్గాల వారీగా వచ్చిన పోలింగ్ సరళిని అన్ని సంస్థల నివేదికలను పరిగణలకి తీసుకొని యావరేజ్ మద్దతు ఓటింగ్ శాతంతో లెక్కలు వేసారు. మహిళల్లో పెద్ద ఎత్తున మద్దతు ఆశించిన వర్గాల నుంచి సపోర్ట్ దక్కిందనే నిర్ధారణకు వచ్చారు. కూటమి నుంచి గెలిచే స్థానాల పైన ఒక అంచనా కనిపించింది. ఆ తరువాతనే జగన్ ప్రకటన చేసినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే పోలింగ్ ప్రక్రియ కూటమి ఇచ్చిన పోటీ చూసిన వైసీపీ నేతలు జగన్ చెప్పినట్లుగా 151 పైగా గెలవటం సాధ్యమా అనే సంశయంలో కనిపిస్తున్నారు.అయితే, జగన్ ప్రచారం లేదా హైప్ కోసం ఇలాంటి ప్రకటనలు చేయరనేది మరో వాదన. దీంతో..తుది ఫలితాల పైన మరింత ఉత్కంఠ పెరుగుతోంది.

# బెంగళూరులో రేవ్ పార్టీ భగ్నం

బెంగళూరు (ప్రశ్న న్యూస్) బెంగళూరులో ఓ రేవ్ పార్టీని అక్కడి సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ) భగ్నం చేశారు. నగరంలోని ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలో ఓ ఫాం హౌస్‌లో ఈ పార్టీ జరిగింది. స్థానిక జీఆర్ ఫామ్ హౌస్‌లో బర్త్ డే పార్టీ పేరుతో పెద్ద ఎత్తున రేవ్ పార్టీని నిర్వహించినట్లుగా బెంగళూరు సీసీబీకి సమాచారం అందడంతో వారు ఆకస్మిక దాడులు చేశారు. ఈ రేవ్ పార్టీలో భారీగా లిక్కర్ తో పాటుగా పెద్ద ఎత్తున డ్రగ్స్ కూడా యువతీయువకులు తీసుకున్నట్లు తెలుస్తోంది. జీఆర్ ఫామ్‌హౌస్ అనేది హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యక్తికి చెందినది పోలీసులు గుర్తించారు. ఆయన గోపాల్ రెడ్డికి చెందినదని పోలీసుల విచారణలో తేలింది. రేవ్ పార్టీలో పోలీసులు మాదక ద్రవ్యాలను భారీగా గుర్తించారు. ఈ పార్టీలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే అధికంగా ఉన్నట్లు బెంగుళూరు పోలీసులు గుర్తించారు. రేవ్ పార్టీలో తెలుగు సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నారని తెలిసింది. ఈ రేవ్ పార్టీలో వైసీపీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ పేరుతో పాస్ ఉన్న కారు కూడా గుర్తించినట్లు తెలిసింది. సీసీబీ సోదాల్లో ఎండీఎంఏ సహా పలు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఐదుగురిని సీసీబీ అదుపులోకి తీసుకుంది. అయితే, సినీ నటి హేమ కూడా ఈ పార్టీలో పాల్గొన్నట్లుగా వదంతులు వచ్చాయి. దీనిపై ఆమె స్పష్టత ఇచ్చారు. ఈ రేవ్ పార్టీలో దాదాపు 70 మంది యువకులు, 30 మంది వరకూ యువతులు పాల్గొన్నట్లు తెలిసింది. వారందరినీ అదుపులోకి తీసుకొని డ్రగ్స్ సేకరించిన వారిని గుర్తించడం కోసం మెడికల్ టెస్టులు చేయించారు. ఈ రేవ్ పార్టీ కోసం హైదరాబాద్ నుంచి విమానంలో వచ్చి మరీ పలువురు హాజరైనట్లు తెలిసింది.

# ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మృతి

నిర్ణయించింది. ఈ క్రమంలోనే నేడు (మంగళవారం) దేశవ్యాప్తంగా సంతాప దినం పాటించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మే 21 వ తేదీన భారత్‌లో ఒక రోజు సంతాప దినం పాటించాలని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దేశవ్యాప్తంగా జాతీయ జెండాను అవనతం చేయడంతో పాటు అధికారిక వేడుకలకు దూరంగా ఉండాలని కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇరాన్‌కు భారత్‌కు ఉన్న సన్నిహిత సంబంధాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ఇలా చేయడం తొలిసారి ఏమీ కాదు. గతంలో ఇరాన్ సుప్రీం లీడర్ చనిపోయిన సమయంలో కూడా భారత్ సంతాప దినాలు ప్రకటించింది. 1989 లో ఇరాన్ తొలి సుప్రీం లీడర్ అయతొల్లా రుహొల్లా ఖొమేనీ మరణించారు. ఆ సమయంలో భారత్‌లో మూడు రోజులపాటు సంతాప దినాలు పాటించారు.
ఇక ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ చనిపోయిన విషయం తెలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇబ్రహీం రైసీ మరణ వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్, ఇరాన్ రెండు దేశాల మధ్య సంబంధాల బలోపేతం చేయడానికి ఇబ్రహీం రైసీ చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని గుర్తు చేసుకున్నారు. ఇబ్రహీం రైసీ మృతితో ఆయన కుటుంబసభ్యులకు, ఇరాన్ దేశ ప్రజలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ట్విటర్ వేదికగా ప్రధానమంత్రి మోదీ స్పందించారు. ఇక ఈ హెలికాప్టర్ ప్రమాదంలో ఇబ్రహీం రైసీతోపాటు ఇరాన్ విదేశాంగ మంత్రి హొస్సేన్ అమీరబొల్లహియన్, తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్సు గవర్నర్ మలేక్ రహ్మతీ సహా పలువురు చనిపోయారు. ఇక ఇబ్రహీం రైసీ మృతితో ఇరాన్‌కు తాత్కాలిక అధ్యక్షుడిని నియమించారు. ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడిగా మహమ్మద్ మొఖ్బర్ నియామకానికి సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఆమోదం తెలిపారు. ఇక ఇబ్రహీం రైసీ మృతితో ఇరాన్‌లో 5 రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించారు.

# గోల్డ్ మెడలిస్ట్ ఒక వైపు, బ్లాక్ మెయిలర్ మరో వైపు

మాట్లాడారు. రైతు బిడ్డ రాకేష్‌రెడ్డి ఎంతో కష్టపడి చదువుకుని అమెరికాలో ఏడేళ్లపాటు ఉద్యోగం చేశాడని, ఎంతో డబ్బు సంపాదించే అవకాశం ఉన్నప్పటికీ ప్రజాసేవ కోసం వచ్చాడన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటూ పార్టీలో చేరి ప్రజల ముందుకు వచ్చిన రాకేష్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న వ్యక్తిపై అనేక కేసులు ఉన్నాయని, బెదిరించడం, బ్లాక్‌మెయిల్ వంటి దిక్కుమాలిన కేసులేనన్నారు. పార్టీతోపాటు అభ్యర్థిని కూడా చూడాలని కేటీఆర్ సూచించారు.

### స్వల్ప తేడాతో 15కుపైగా సీట్లలో ఓటమి

గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో 14 నుంచి 15 సీట్లను ఓడిపోయామని, లేదంటే పరిస్థితి మరోలా ఉండేదన్నారు. ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ ఊదరగొట్టిందని, అరచేతిలో వైకుంఠం చూపి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ఉద్యమంలో మనతోపాటు ఉన్న అనేక వర్గాలు దురదృష్టవశాత్తు దూరమయ్యాయని, దేశంలోనే మరే రాష్ట్రంలోనూ లేని విధంగా పదేళ్లలో కేసీఆర్ రెండు లక్షలు ఉద్యోగాలు కల్పించారన్నారు. ఇంతకంటే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వాలు ఉన్నాయా.? అని మోదీ, రాహుల్ గాంధీలను ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. విపరీతమైన అబద్ధాలను యూట్యూబ్‌ల్లో ప్రచారం చేస్తే కొంత మంది నిరుద్యోగులు ఆ వాదనకు ఆకర్షితులయ్యారన్న కేటీఆర్ ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం సాధం కాదన్న ఉద్దేశంతోనే అనేక పరిశ్రమలను తెప్పించి 24 లోల మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్టు వెల్లడించారు. చేసిన వాటిని చెప్పుకోవడంలో విఫలమయ్యామని అంగీకరించి కేటీఆర్ ఇల్లందు పట్టణంలోనూ 60 ఏళ్లలో కాంగ్రెస్, ఇతర ప్రభుత్వాలు చేయని అనేక పనులను పదేళ్లలో కేసీఆర్ చేశారన్నారు. మహబూబాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశారని, కొత్తగూడెం, ఖమ్మంలో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పదేళ్లలో రాష్ట్రంలో 33 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్న కేటీఆర్ మరో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ఇలా అన్ని రంగాల్లో పదేళ్లపాటు అభివృద్ధిని పరుగులు పెట్టించామన్నారు.

### పదేళ్లలో అగ్రస్థానానికి

వ్యవసాయ ఉత్పత్తుల్లో పదేళ్ల క్రితం దేశంలో 14 వ స్థానంలో ఉంటే పదేళ్ల కేసీఆర్ పాలనలో అగ్రస్థానానికి రాష్ట్రం చేరుకుందని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ నాట్లు వేసేటప్పుడు రైతులకు రైతు బంధు ఇచ్చారని, రేవంత్ రెడ్డి మాత్రం ఓట్లు వేసినప్పుడు మాత్రమే ఇస్తున్నాడన్నారు. డిసెంబర్ తొమ్మిదో తేదీన రుణమాఫీ చేస్తానని రేవంత్ చెప్పారని, ఆరు నెలలు గడిచినా రుణమాఫీ చేయలేదన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా ప్రభుత్వాన్నినిలదీయాలంటే రాకేష్‌రెడ్డికి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు కావాల్సింది ధిక్కార స్వరాలు మాత్రమేనని, అధికార స్వరాలు కాదన్నారు. మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే 420 హామీలు అమలు చేయకపోయినా ప్రజలు నమ్ముతున్నారన్న ధీమా వారిలో ఉంటుందన్నారు. రైతు భరోసా రూ.15 వేల చేస్తానని చెప్పారని, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఆర్థిక సాయం చేస్తామని చెప్పిన హామీలను అమలు చేశారా.? అని కేటీఆర్ ప్రశ్నించారు. సీఎం నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నాడన్న కేటీఆర్ ఆరు గ్యారెంటీల్లో 13 హామీలు ఉంటే ఒక్క హామీని మాత్రమే అమలు చేసి అన్నీ అమలు చేశామని సీఎం చెబుతున్నాడన్నారు. పచ్చి అబద్ధాలు చెప్పే సీఎంకు కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చిందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఒక్కసారి మోసపోతే చేసిన వారిది తప్పు అని, రెండోసారి కూడా మోసపోతే మోయిపోయిన వారిదే తప్పు అవుతుందన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఒక్క ఉద్యోగం ఇవ్వకపోయినా 30 వేలు ఉద్యోగాలు ఇచ్చినట్టు చెబుతున్నారని, దీనిపై ప్రశ్నిస్తే బుకాయించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ నెరవేరాలంటూ రాకేష్‌రెడ్డి శాసనమండలికి వెళ్లాలన్నారు.

రాకేష్‌రెడ్డి ఆగర్భ శ్రీమంతుడు కాదని, రైతు బిడ్డ అని అన్నారు. రాత పరీక్షలన్నింటినీ ఉచితంగా నిర్వహిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి నాలుగు వేలు ఫీజు వసూలు చేస్తున్నాడని కేటీఆర్ దుయ్యబట్టారు. మొదటి కేబినెట్ భేటీలోనే డీఎస్సీ విడుదల చేస్తామని ఇచ్చిన హామీని విస్మరించారన్నారు. సింగరేణిని మోదీ, రేవంత్ రెడ్డి కలిసి ప్రైవేటు పరం చేస్తారని, ఇప్పటికే దానికోసం అదానీకి తలుపులు బార్ల తెరిచారన్నారు. బడే భాయ్, చోటా భాయ్ ఒక్కటయ్యారన్నారు. ఈ ఎన్నికల ద్వారా ప్రభుత్వం పడిపోయే పరిస్థితి లేదని, కానీ, ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటే బీఆర్ఎస్ గెలవాల్సిన అవసరముందన్నారు. ఈ నెల 27న జరిగే పోలింగ్‌లో రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

# తల్లిదండ్రులు ఓటేస్తే పిల్లలకు 10 మార్కులు

**లక్నో :** ఎన్నికల్లో గెలవడం కోసం అభ్యర్థులు ప్రజలకు వరాలు గుప్పిస్తారు. తాయిలాలు ఇస్తారు. ఇది సాధారణం. కానీ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు కూడా ఇప్పుడు అనేక సంస్థలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్నికల సంఘంలో కలిసి పోలింగ్ శాతం పెంచడానికి ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే బిర్యానీ ఫ్రీ, ఆస్పత్రుల్లో ఓపీ ఫ్రీ, ఫ్లైట్ టికెట్ చార్జీల్లో రాయితీ, సినిమా టికెట్లలో డిస్కౌంట్ వంటి ఆఫర్లు ప్రకటించాయి.

తాజాగా యూపీలోని ఓ స్కూల్ యాజమాన్యం తమ పాఠశాలలో చదివిలే పిల్లల తల్లిదండ్రులు ఓటు వేస్తే.. పిల్లలకు 10 మార్కులు అదనంగా ఇస్తామని ప్రకటించింది.దేశంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. 543 స్థానాలకు 7 దశల్లో ఎన్నికలు నిర్వహిస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నాలుగు విడతల్లో పోలింగ్ పూర్తయింది. మొదటి మూడు విడతల్లో 60 శాతం లోపే పోలింగ్ నమోదైంది. నాలుగో విడతలో కాస్త పెరిగింది.మే 21న ఐదో విడత పోలింగ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో యూపీ రాజధాని లక్నోలోని స్కూళ్లు ఆఫర్లు ప్రకటిస్తున్నాయి.

తమ స్కూళ్లలో చదివే పిల్లల తల్లిదండ్రులు ఓటే వేస్తే విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 మార్కులు అదనంగా వేస్తామని సెయింట్ జోసెఫ్ విద్యా సంస్థల యాజమాన్యం ప్రకటించింది. అలాగే తమ స్కూళ్లలో పనిచేసే సిబ్బంది ఓటువేస్తే వారికి ఒక రోజు వేతనం అదనంగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. మే 21న యూపీలో ఎన్నికలు జరుగనున్నాయి.ఎన్నికల్లో ఎక్కువ మంది ఓటు వేయడం ద్వారా మంచి నేతను ఎన్నుకునే అవకాశం ఉంటుందని స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఇప్పటి వరకు జరిగిన పోలింగ్ 50 శాతం, 60 శాతం నమోదైన నేపథ్యంలో ఐదో విడతలో పోలింగ్ పెంచేందుకు ఈ ఆఫ్ ప్రకటించినట్లు తెలిపింది. ప్రజాస్వామ్య పరిరక్షణకు పౌరులంతా ఓటు వేయాలని కోరింది.

# ఇక పంచాయతీ పోరు..

## - పెరిగిన ఆశావాహుల సందడి - సిద్ధమవుతున్న నాయకులు,యువత రిజర్వేషన్పై సమాలోచనలు

**నాగర్ కర్నూల్** పల్లెల్లో పంచాయితీ ఎన్నికల వేడి మొదలైంది. ఆశావహుల సందడి పెరిగింది. ఇటీవలే పార్ల మెంటు ఎన్నికలు జరగగా రాబోయేవి గ్రామ పంచాయతీ ఎన్నికలే కావడంతో అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో సహకరించిన నాయకులకు ప్రస్థుతం ఎన్నికల్లో అవకాశాలు లభించనున్నాయి. పంచాయితీ ఎన్నికల కోసం అధికారులు ఏర్పాట్లలో ఉన్నారు. ఏసమయంలో నైనా నోటిఫికేషన్ వస్తుందనే ఆలోచనలో అధికారులు సిద్ధమై యడంతో ఉన్నారు.

పార్లమెంటు ఎన్నికలు ముగియడంతో జూన్ 4వ తేదీన ఫలితాలు విడుదల కానున్నాయి. ఆ వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా పచ్చజెండా ఊపి ఎన్నికల నిర్వహణ కోసం కసరత్తు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలుస్తుంది. జూన్ చివరివారం లో గ్రామ ప్రథమ పౌరుడి ఎన్నిక కోసం ఎలక్షన్ జరిగే అవకాశం ఉంది. అలాగే జులై మాసం చివరి కల్లా జడ్పిటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సైతం ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. సిద్ధమవుతన్న నాయకులు, యువత స్థానిక సంస్థల ఎన్నిల కోసం గ్రామీణ. ప్రాంతాల నాయకులు. యువకులు ఇప్పటి నుంచె సమాలోచనలు చేస్తున్నారు.ఏ గ్రామంతో ఏ రిజర్వేషన్ వస్తుందోనని సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు. పాత రిజర్వేషన్ ఉంటుందా. లేదా, మార్పు తుండా అని బేరీజు వేసు కుంటున్నారు.

వారీగా రిజ ర్వేషన్ల ఎవరైతే బాగుంటుదోనని పేర్లను ఖరారు చేసే పనిలో పార్టీల నాయకత్వం కూడా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటి నుంచే ఆశావాహులు రంగంలోకి దిగుతున్నారు. ఆర్థికంగా ఉన్న నాయకులను నిలబెట్టేందుకు పార్టీలు ప్రయత్నాలు సాగిస్తున్నాయి. లింగాల మండలంలో 23 పంచాయితీలు ఉన్నాయి.గత ఎన్నికల్లోరెండు మూడు మినహా అన్నీ అప్పుడు అదికారంలో ఉన్న బిఆర్ఎస్‌ఎపర్టీ కైవసం చేసుకోగా, ప్రస్తుతం పంచాయితీల్లో అధికారుల పాలన కొనసాగుతుంది.అధికారపార్టీ మద్దతు ఉంటేనే గెలుపు రాష్ట్రంలో అధికారంలో ఉన్నపార్టీ మద్దతు ఉంటేనే గెలువు సాధ్యమవుతుందని, ఆపార్టీ నుంచే టికెట్ పొందేందుకు ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యక్తి ముఖ్యమని, పార్టీ కాదని. గ్రామపంచాయతి కార్యాలయము మరికొందరు వాదిస్తున్నారు. ఏ పార్టీ తరపున ఎవరికి పోటీ ఉంటుందో ఇప్పటి నుంచే గ్రామాల్లో చర్చించుకుంటున్నారు

జూన్ చివరి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటున్నాయని" సిఎం రేవంత్ ప్రకటించటంతో పల్లెల్లో ఇప్పటి నుండి ఆశావహులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. మరి కొందరు రిజర్వేషన్ అనుకూలిస్తే సర్పంచ్ నీకు, ఎంపీటీసీ నాకు అంటూ లెక్కలు వేసుకుంటున్నారు. ఏదీ ఏమైనా పార్లమెంట్ ఎలక్షన్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల సమరం ఉండడంతో గ్రామాల్లో ఓటర్లకు

## మగబిడ్డకు జన్మనిచ్చిన యామీగౌతమి

### - వేదవిద్ పేరు పెట్టామంటూ ప్రకటన



నటి యామీ గౌతమ్ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని ఆమె భర్త ఆదిత్యాధార్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఆ బాబుకు 'వేదవిద్' అని పేరు పెట్టినట్లు వెల్లడించారు. ఆయన పోస్ట్‌కు నెటిజన్లు శుభాకాంక్షలతో కామెంట్లు చేస్తున్నారు. 'యామీ గౌతమ్ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అక్షయ తృతీయ లాంటి పర్వదినాన మాకు మగ బిడ్డ పుట్టాడు. మరొక అందమైన ప్రయాణాన్ని ప్రారంభించాం. అందరి ఆశీస్సులతో మా కుమారుడికి గొప్ప భవిష్యత్తు ఉండాలని కలలు కంటున్నాం. అతడు ఎన్నో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం. మా కుటుంబానికి అలాగే దేశానికి గర్వకారణమయ్యేలా ఎదగాలని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. అలాగే ఆస్పత్రిలో సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు. యామీ-ఆదిత్య ధార్ 2021లో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. 'నువ్విలా'తో తెలుగు తెరకు పరిచయమైన యామీ గౌతమ్ పలు బాలీవుడ్ సినిమాలతో పాపులర్ అయ్యారు. అదే సమయంలో 'గౌరవం', 'యుద్ధం', 'కొరియర్ బాయ్ కల్యాణ్' చిత్రాలతో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించారు. ఇటీవల ఆమె నటించిన 'ఆర్టికల్ 370' ఈవెంట్‌లో తల్లికానున్నట్లు ప్రకటించారు.

## ఇక మరింత బిజీగా నటి రష్మిక

### - వరుస సినిమాలతో దూసుకుపోతున్న కన్నడ బ్యూటీ



ప్రస్తుతం రష్మిక మందన్నా క్రేజ్ ని మ్యాచ్ చేయడం చాలా కష్టం. మిగతా హీరోయిన్స్ ఆమె దరిదాపుల్లో కూడా లేరు. ఒకటి కాదు రెండు కాదు.. ఆమె చేతిలో ప్రస్తుతం తొమ్మిది క్రేజీ సినిమాలు ఉన్నాయి. అందులో టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ ఇలా ప్రతీ ఇండస్ట్రీలో సినిమాలు చేస్తూ మిగతా హీరోయిన్స్ కి గట్టి పోటీని ఇస్తోంది. రష్మిక చేస్తున్న మోస్ట్ వాంటెడ్ సినిమాల్లో పుష్ప ఒకటి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్నాడు. భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా తరువాత ధనుష్ ప్రధాన ప్రాత్రలో వస్తున్న కుబేర సినిమాలో నటిస్తోంది. తెలుగు దర్శకుడు శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో కింగ్ నాగార్జున కూడా కీ రోల్ చేస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో వస్తున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రౌడీ హీరో విజయ్ దేవరకొండతో కూడా మరో సినిమా చేస్తోంది. దిల్ రాజు నిర్మాణంలో రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఇటీవలే లాంఛనంగా మొదలయింది. చిలసౌ ఫేమ్ దర్శకుడు రాహుల్ రవీంద్ర తెరకెక్కిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా చేస్తుంది రష్మిక. గీత ఆర్ట్స్ నిర్మిస్తున్న ఈ సినిమా కూడా పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతోంది. తమిళ దర్శకుడు సిబి చక్రవర్తి నేచురల్ స్టార్ నానితో ఓ సినిమా చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో కూడా హీరోయిన్ గా రష్మికను ఫిక్స్ చేశారని సమాచారం. ఇక తమిళ్ విషయానికి వస్తే అక్కడ కూడా వరుస సినిమాలు చేస్తోంది రష్మిక.. అక్కడ ముందుగా సూర్య హీరోగా స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మూవీలో హీరోయిన్ గా రష్మిక నటిస్తోందట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది. ఇక శివ కార్తికేయన్ హీరోగా దర్శకుడు ఏఆర్ మురుగదాస్ చేస్తున్న సినిమాలో కూడా రశ్మికనే హీరోయిన్. ఇక హిందీలో కూడా రష్మిక బంపర్ ఆఫర్ కొట్టేసింది. ఇప్పటికే ఆమె హిందీలో చవా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమా తరువాత బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ తో సినిమా చేసే అవకాశం దక్కించుకుంది రష్మిక. సల్మాన్ ఖాన్ హీరోగా తమిళ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ సికిందర్ అనే పాన్ ఇండియా మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే అధికారికంగా మొదలైన ఈ సినిమాలో రశ్మికన్ను ÷నైల్ చేశారట టీమ్. ఇలా వరుసగా సినిమాలు చేస్తూ.. మిగతా హీరోయిన్స్ టచ్ చేయలేని రేంజ్ లో ఉంది రష్మిక.

## హేమ వీడియో బుకాయింపు

### - కోడై కూస్తున్న కన్నడ మీడియా



బెంగళూరు సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రేవ్ పార్టీలో తెలుగు సినీ నటి హేమ ఉన్నట్లు వార్తలు రావడంతో ఆమె వెంటనే ఓ వీడియో వదిలి నేనక్కడ లేను..హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ బుకాయించింది. అయితే తాజా సమాచారం ప్రకారం ఆమె బెంగళూరులోని జీఆర్ ఫామ్‌హౌస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. నిజంగానే హేమ అక్కడే ఉందని కన్నడ మీడియా కోడై కూస్తోంది. కన్నడ మీడియాకు హేమ ఫొటో లభించిందని, అదే డ్రెస్‌లో హేమ విడుదల చేసిన వీడియో ఉందని సమాచారం. సోమవారం ఉదయం ఆమె ఓ వీడియో విడుదల చేసి, తాను హైదరాబాదులోనే ఉన్నానంటూ బెంగుళూరు రేవ్ పార్టీకి తనకు సంబంధం లేదని బుకాయిస్తూ ఓ వీడియోలో పేర్కొంది. కానీ సదరు వీడియో సైతం బెంగుళూరు ఫామ్‌హౌస్‌లోనే ఓ పక్కకి వెళ్లి హేమ రికార్డ్ చేసినట్లు సమాచారం. హేమతోపాటు ఆమె స్నేహితుడు చిరంజీవిని పోలీసులు అరెస్ట్ చేశారని తెలిసింది. ఈ రేవ్‌పార్టీలో దాదాపు 100 మంది సభ్యులు ఉన్నారని, అందులో అబ్బాయిలు 70, అమ్మాయిలు 30 మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. వారి రక్త నమూనాలను, హెయిర్ శాంపిల్స్ సేకరించే పనిలో ఉన్నారు పోలీసులు. నేటి సాయంత్రం లోపు అక్కడ ఏం జరిగింది, ఎవరెవరు ఉన్నారన్నది పోలీసులు వెల్లడించే అవకాశం ఉంది.

## ఎన్టీఆర్-నీల్ మూవీ

### ఆగస్టులో షూటింగ్ ఉంటుందని ప్రకటన





ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్‌కు ఉండే క్రేజ్, ఫ్యాన్ బేస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అంచనాలకు అనుగుణంగానే తారక్ భారీ, క్రేజీ సినిమాలను లైనప్ చేస్తున్నారు. అందులో భాగంగా కె.జి.యఫ్, సలార్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌తో ఎన్టీఆర్ సినిమా చేస్తున్నారు. 'ఎన్టీఆర్ నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చి చాలా కాలమైంది. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఎన్టీఆర్ నీల్ మూవీ షూటింగ్‌ను ఆగస్ట్ 2024 నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. తారక్ బర్త్ డే రోజున ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్‌నిస్తూ మేకర్స్ ఇచ్చిన ఈ అప్‌డేట్ అందరికీ థ్రిల్లింగ్‌గా అనిపించింది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్‌ను పనుల్లో ఉన్నారు. అభిమానులు, సినీ ప్రేమికులు అంచనాలను మించేలా సినిమాను రూపొందించనున్నారు. ఎన్టీఆర్‌కున్న మాస్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆన్ స్క్రీన్‌పై ప్రెజంట్ చేస్తూ యూనిక్ మాస్ క్రేజ్ క్రియేట్ చేసి దాన్ని మరో రేంజ్‌కు తీసుకెళ్లేలా ఎ÷-లాన్ చేస్తున్నారు డైరెక్టర్ ప్రశాంత్ నీల్. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ సినీ ఇండస్ట్రీలో సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందని అభిమానులు, ప్రేక్షకులు భావిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై ఈ సినిమా రూపొందనుంది. కె.జి.యఫ్ సినిమాకు ధీటుగా భారీ స్కేల్‌తో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చేలా సినిమాను తెరకెక్కించటానికి ఎ÷-లానింగ్ జరుగుతోంది. ఆగస్ట్ నెలలో షూటింగ్ ప్రారంభం కానుంది. ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర, వార్ 2 సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్‌లో పాల్గొంటారు.

## ఎనిమిదేళ్ల తరవాత దర్శనం

### మిరాయి సినిమాతో మంచు మనోజ్

సుమారు ఎనిమిది సంవత్సరాల విరామం తరువాత మంచు మనోజ్ వెండితెరపై కనిపించనున్నారు. అదే విషయాన్ని మనోజ్ తన పుట్టినరోజైన మే 20పురస్కరించుకున తన అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా 'మిరాయి' సినిమా నుండి మనోజ్ పాత్ర చిత్రాన్ని ఈరోజు విడుదల చేశారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకుడు, తేజ సజ్జ ప్రధాన పాత్ర పోషిస్తున్న, ఈ సినిమాని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఈ సందర్భంగా మంచు మనోజ్ తన అభిమానులను ఉద్దేశించి ఒక భావోద్వేగ మాటలు చెప్పారు.సుమారు ఎనిమిది సంవత్సరాలు అయింది, నేను సినిమాలు చేసి. 'ఎందుకంటే నాకు మెయిన్ అమ్మ అంటే సినిమా, మీరందరూ నాపై ఇంత ప్రేమ చూపిస్తున్నారు అంటే అది సినిమా వల్లే కదా. అందుకే నేను సినిమా చెయ్యాలి అనుకొని గత మూడు నాలుగు సంవత్సరాల నుండి కథలు వింటూ వస్తున్నాను. నాకు ఏదైనా కొత్తగా చెయ్యాలి, ఏది చేసినా మనస్ఫూర్తిగా చెయ్యాలి, సినిమా కేవలం డబ్బు కోసం మాత్రమే కాదు, నాకు సినిమా నచ్చి, కథ నచ్చి చెయ్యాలని అలా వెతుక్కుంటూ వెళ్లాను,' అని చెప్పారు మనోజ్.'నేను సినిమాలు మళ్ళీ చేద్దాం అనుకున్న సమయంలో ఎన్నో కథలు వచ్చాయి, వింటూ వున్నాను. అందులో కొన్ని నచ్చాయి కానీ అవి ఏవో కారణాలతో కుదరలేదు, నాకు కొన్ని నచ్చలేదు, నిరాశ పడ్డాను, వేచి చూసాను, ఓపిక అంటే ఏంటో తెలుసుకున్నాను, అప్పుడు ఓపిక విలువ ఏంటో కూడా తెలుసుకున్నాను,' అని చెప్పారు మనోజ్. ఆ సమయంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని గారు వచ్చారు, అలాగే తేజ సజ్జ కి కూడా థాంక్స్ చెప్పాలి, ఎందుకంటే అతనే ఈ కథని నా దగ్గరకి పంపి ఒక్కసారి విను అని చెప్పాడు. నువ్వు నేను కలిసి చెయ్యాలి, స్క్రిప్ట్ వినాలి అని చెప్పారు తేజ సజ్జ. ఇది అదిరిపోయే స్క్రిప్ట్, రెండు భాగాలుగా వస్తుంది, పార్టు వన్, పార్టు 2 లలో వస్తుంది, మొదటి పార్టు ఏప్రిల్ 18, 2025లో విడుదలవుతుంది, ఇంతకంటే ఈ సినిమా గురించి నేను ఎక్కువ చెప్పకూడదు, అని తన గురించి చెప్పారు మనోజ్. జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు కూడా ఇవాళే.. అందుకే తన మిత్రుడు తారక్ కి పుట్టినరోజు శుభాకాంక్షురాలు తెలిపారు మనోజ్. 'దేవర లో పాట విడుదలైంది, అదిరిపోయింది. నువ్వు ఎక్కడున్నా చల్లగా హాయిగా వుంది బాబాయ్', అని జూనియర్ ఎన్టీఆర్ కి శుభాకాంక్షలు చెప్పారు మనోజ్. అలాగే ఈరోజు 'కన్నప్ప' టీము కూడా టీజర్ లాంచ్ చేస్తున్నారని, తన అన్న విష్ణుకి, టీముకి విషెస్ తెలియచేసారు మనోజ్. సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి పుట్టినరోజు కూడా ఈరోజే, ఆయన్ని మిస్ అవుతున్నాం, అతని దీవెనలు ఉండాలి మనకి అని తన మాటలను ముగించారు మనోజ్.



# 'శ్మశానం' గోడ నిర్మాణానికి 'లంచం'

## - పట్టుబడ్డ ప్రభుత్వ అధికారులు

- లంచాలే పరమ అవధిగా అధికారుల డ్యూటీ
- విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వ అధికారులు
- అధికారుల అవినీతిపై మరింతగా నిఘా అవసరం అంటున్న ప్రజలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ ఉద్యోగం ఆకర్షణీయమైన జీతం సమాజంలో మంచి హోదా అయినా సరే కొందరు ప్రభుత్వాధికారులు కాసులకు కక్కుర్తి పడుతున్నారు. ఏ చిన్న పని చేసిపెట్టాలన్నా రూల్స్ విషయం పక్కన పెట్టేసి కాసుల మీదే పూర్తి దృష్టి పెడుతున్నారు. చివరికి శ్మశానాన్ని కూడా వదలట్లేదంటే ఎంతగా దిగజారి ప్రవర్తిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అలాంటి అవినీతి తిమింగలాలను పట్టుకునే పనిలో ఏసీబీ అధికారులు నిమగ్నమయ్యారు. ఈ క్రమంలోనే సిరిసిల్లలోని జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జోగినిపల్లి భాస్కర్‌రావును ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లింగన్నపేట గ్రామంలో శ్మశానవాటికకు కాంపౌండ్ గోడ నిర్మించతలపెట్టగా అందుకు సంబంధించిన ఫైల్‌ను వేగవంతం చేసేందుకు కాంట్రాక్టర్ నుంచి సీనియర్ అసిస్టెంట్ జోగినిపల్లి భాస్కర్‌రావు రూ.7 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో.. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా రంగంలోకి దిగి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. భాస్కర్ రావును అరెస్ట్ చేసి కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.

### - రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన ఎమ్మార్వో మాధవి

ఇదిలా ఉంటే హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల తహసీల్దార్ మాధవి కూడ ఏసీబీకి చిక్కారు. ధరణి ఆపరేటర్ ద్వారా ఓ రైతు నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండడ్‌గా పట్టుకున్నారు. కన్నూరు గ్రామానికి చెందిన గోపాల్ అనే రైతు ఈ నెల 9న మీసేవాలో విరాసత్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ క్రమంలో గోపాల్ నుంచి ఎమ్మార్వో మాధవి రూ.30 వేలు లంచం డిమాండ్ చేశారు. ధరణి ఆపరేటర్ రాకేశ్ కూడా 5 వేలు డిమాండ్ చేయగా బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించాడు. పక్కా ప్లాన్ ప్రకారం రంగంలోకి దిగిన అధికారులు ఎమ్మార్వో మాధవిని, రాకేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో చిక్కారు గ్రామ పంచాయతీ సెక్రటరీ రాధిక, బిల్ కలెక్టర్ బాలరాజ్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు.

రూ.35 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడగా నానాజీపూర్ గ్రామ పంచాయితీ ఆఫీస్‌తో పాటు రాధిక, బాలరాజ్ నివాసాల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు.

# పాత భవనంపై అదనపు అంతస్తులు

## - సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు

- ఫిర్యాదులు చేసిన స్పందించని అధికారులు, సిబ్బంది
- సిబ్బంది అవినీతిపై స్పందించని ఉన్నత అధికారులు
- సిబ్బంది దే హవా, హల్చల్ అధికారులు డమ్మీ నా.?
- మధుర నగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలకు అండ ఎవరు.?


ప్రజాప్రశ్న
లంచాలతో ఆగని అక్రమ నిర్మాణాలు




**సీతాఫలమండి(ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని సీతాఫలమండి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది. సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి అంతం లేకుండా పోతుంది. మొక్కుబడిగా కూల్చివేతలు చేయడంతో తిరిగి నిర్మాణాలు నిర్మిస్తున్నారు. అందులో భాగంగా అక్రమ నిర్మాణదారుడు అక్రమ నిర్మాణాల పనులు తిరిగిఏదేచ్ఛగా చేస్తున్నారు. ఇక మధుర నగర్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు ఎవరు అడ్డుకోవడం లేదు. ఇక్కడ ఎవరి అండదండలతో ఇంత పెద్ద పెద్ద భవనాలు ఏర్పడుతున్నాయో అర్థం కాని పరిస్థితి. అధికారులకు తెలిసి కూడా రాజకీయ నాయకుల ఒత్తుళ్లకు తలోగుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కాలనీ పరిధిలో ఎన్ని అక్రమ నిర్మాణాలు చేసిన అధికారులు చర్యలు తీసుకోరు. ఎస్ ఆర్ హాస్పిటల్ ముందు 11-3-267/100 పాత భవనం పై ఎలాంటి అనుమతులు లేకుండా అదనంగా మూడు అంతస్తులు వేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసిన సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అసలు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. పేరుకు మాత్రం ఒక నోటీసు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు ఇక పత్రికలలో కథనాలు వస్తే కూల్చామా అన్నట్లుగా ఒక గోడను కూల్చివేసి పది ఫోటోలు తీసుకొని కూల్చివేసామని ఉన్నత అధికారులకు తెలిపి సిబ్బంది అతి ఉత్సాహం ప్రదర్శిస్తున్న రన్న విమర్శలు ఉన్నాయి. అధికారులకు లంచాలు ఇస్తే చాలు అక్రమ నిర్మాణాలను భారీగా ప్రోత్సహిస్తున్నారని అందులో మధురనగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు స్పందించి సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో

# కంపు కొడుతున్న టాయిలెట్లు

## నిర్వహణ కరువైన పరిస్థితి

- టాయిలెట్లలో నల్ల పనిచేయదు, లైట్లు వెలగవు
- కార్యాలయాన్ని సక్కదిద్దుకోలేని అధికారులు డివిజన్ లలో సమస్యలు తీర్చేనా.?
- డిప్యూటీ కమిషనర్ కు సర్కిల్ కార్యాలయ సమస్యలు పట్టవా.?
- ఉప్పల్ సర్కిల్ పరిధిలో అధికారులు విధులు నిర్వహిస్తున్నారా.? నిద్రపోతున్నారా.?





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ సర్కిల్ కార్యాలయాన్ని నిర్వహణ చూస్తే అధికారుల పరిపాలన ఎంత అద్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సర్కిల్ పరిధిలో అవినీతి ఓ పక్క రాజ్యం ఏలుతుంటే నిర్లక్ష్యం మరోపక్క రాజమేలుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయం పరిధిలో టాయిలెట్ల నిర్వహణ అత్యంత దారుణంగా తయారైంది. టాయిలెట్ల ముందు నుండి నడిచి వెళ్లాలంటే ముక్కు బెదరాల్సిందే అంత అద్వాన్నంగా దుర్వాసన వెదజల్లుతుంది. దానికి తోడు లైట్లు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో కార్యాలయం నిర్వహణ జరుగుతుందని అక్కడికి వచ్చే ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం అధికారులతో ఉండే మున్సిపల్ కార్యాలయం నిర్వహణ వాళ్లే సరిగ్గా చేయకుంటే ఇక ప్రజలకు సంబంధించిన నిర్వహణ ఎంత అద్వానంగా చేస్తారో ఉన్నత అధికారులకే తెలియాలి. ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం పరిధిలో టాయిలెట్లలో ఒకపక్క నల్ల లు పనిచేయకపోగా మరోపక్క లైట్లు వెలగడం లేదు దానికి తోడు అత్యంత అద్వాన్నంగా దుర్గంధం కార్యాలయ సిబ్బంది వీటిని ఉపయోగించడం లేదా.? ఉపయోగిస్తే కనీసం లైట్లు కూడా ఏర్పాటు చేయాలన్న సోయి కూడా లేకపోవడం సిగ్గుచేటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కు సపరేట్గా టాయిలెట్ ఉన్నట్లుంది అందుకోసమే సిబ్బంది ప్రజలు ఉపయోగించే టాయిలెట్ల పై డిప్యూటీ కమిషనర్ కు పట్టింపు లేకపోవడం విచిత్రమే కదా. తన కార్యాలయాన్ని సక్కగా నిర్వహించలేని డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఇక సర్కిల్ పరిధిలో సమస్యలు ఏం తీరుస్తారో ఆయనకే తెలియాలి. సొంత తల్లికి గాజులు పెట్టలేనివాడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తాడా అన్న చందసంగ తన కార్యాలయాన్ని నిర్వహించుకోలేని ఉప్పల్ సర్కిల్ అధికారులు ఇక సర్కిల్ పరిధిలో ఉన్న డివిజన్ ల నిర్వహణ ఎంత సక్కగా చేస్తారో జిహెచ్ఎంసి కమిషనర్ కె తెలియాలి. ఇప్పటికైన ఉన్నత అధికారులు జర సర్కిల్ నిర్వహణలపై దృష్టి పెట్టి వాటిలో సమస్యలు తీర్చుకొని తర్వాత ప్రజల సమస్యలు తీరుస్తే బాగుంటుందని లేకపోతే వచ్చి పోయేవారు వీళ్ళ ఆఫీసు నిర్వహణ సక్కగా లేదు ఇక ప్రజల సమస్యలు ఏం తీరుస్తారని వెక్కిరిస్తున్నారు గట్ల ఉంది ఉప్పల్ సర్కిల్ పదిరిలో అధికారుల పనితీరు.

## ఇళ్లు లేని వారందరికీ

# ఇందిరమ్మ ఇళ్లు

- తొలిదశలో అత్యంత పేదలకు అవకాశం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు
- అన్యాయంగా కార్డు ఉన్నవారు సరెండర్ చేయాలి
- ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి



**ఖమ్మం (ప్రశ్న న్యూస్):** తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. అయితే అక్రమంగా కార్డులు ఉన్నవారు, అర్హత లేకున్నా పొందిన వారు స్వచ్ఛందంగా కార్డులు వాపస్ చేయాలన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి, పోలేపల్లి లో నిర్వహించిన ప్రజా సమస్యలపై ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలనుంచి మంత్రి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో సమస్యలపై మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాలు అందజేసిన ప్రజలు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. మీ అందరి దీవెనలతో ఎమ్మెల్యేగా గెలిచానని, అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తాని చెప్పారు. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత తనదన్నారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా తనకు తెలియచేయాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకుగా పనిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి నా గెలుపు కోసం శ్రమించి పనిచేసి అద్భుతమైన మెజారిటీతో గెలిపించారు. మీ ఇంటి పెద్దకొడుకుగా మీ అందరి కోసం పనిచేస్తా' అని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో నిర్వహించిన ప్రజల వద్దకె శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాం రెడ్డి గెలుపు కోసం కూడా అందరూ కృషి చేశారన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం లేకుండానే ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.పార్టీలకు అతీతంగా పేద వాళ్లలో అతి పేదవాళ్ళకి ఇళ్ళు ఇవ్వాలన్నది ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలేరులో ఏ ఒక్కరూ మంచినీటికి ఇబ్బంది పడకుండా చర్యలు చేపడతామన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. నిజమైన పేదవారికి సేవ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. పాలేరు ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని పోగొట్టుకోనన్నారు. ఎన్నికలు ఉన్నా.. లేకపోయినా నిత్యం పాలేరు ప్రజల మధ్యే ఉంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ఒడిషాలో మోడీ విస్తృత ప్రచారం



**పూరి (ప్రశ్న న్యూస్):** సార్వత్రిక ఎన్నికలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ప్రధాని మోదీ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం ఒడిశాలో పర్యటించిన ఆయన.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరీ జగన్నాథ ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం బీజేడీ ప్రభుత్వ పనితీరుపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ పాలనలో దేవాలయానికి కూడా రక్షణలేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో జగన్నాథుడి ఆలయం సురక్షితంగా లేదు. గత ఆరేళ్ల నుంచి రత్న భాండాగారం తాళం చెవులు కనిపించడం లేదు' అని మోదీ విమర్శించారు. కొద్దిరోజుల క్రితం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇదే విషయంపై స్పందించిన సంగతి తెలిసిందే. 'కొన్నాళ్లుగా కోట్లాదిమంది పూరీ జగన్నాథ్ స్వామి భక్తులు రత్నభాండాగారం గురించే ఆలోచిస్తున్నారు. ఈ భాండాగారం తాళం చెవుల మిస్టరీని బయటపెట్టాలని కోరుకొంటున్నారు. నవీన్ పట్నాయక్ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. వారి నమ్మకాలు, విశ్వాసాలతో ఆడుకుంటున్నారు. నకిలీ తాళాలు ఎవరు తయారుచేశారని ప్రశ్నించారు. ఆ భాండాగారంలో అప్పటి రాజులు, భక్తులు దేవతా మూర్తులకు కానుకగా సమర్పించుకున్న విలువైన ఆభరణాలు ఉన్నాయి. దీనిని 1985లో చివరిసారిగా తెరిచారు. చాలాకాలంగా దానిని తెరవనందున లోపల పరిస్థితి ఎలా ఉందన్న దానిపై స్పష్టత లేదు. దాంతో 2018 ఏప్రిల్ 4న భాండాగారం పరిశీలనకు వెళ్లిన నిపుణుల బృందం రహస్య గది తాళం చెవి లేకపోవడంతో లోపలికి వెళ్లలేకపోయింది. ఆ విషయం బయటకు తెలియడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమైంది. 2009 నుంచి ఒడిశాలో నవీన్ పట్నాయక్ (బీజేడీ) ప్రభుత్వం అధికారంలో ఉంది. 2014లో మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నవీన్ లోపాయికారీగా మద్దతు ఇస్తూ వస్తున్నారు. పార్లమెంటులో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులన్నింటికీ బీజేడీ మద్దతిచ్చింది. దీనికి బదులుగా కేంద్రం ఆ రాష్ట్రానికి అన్నివిధాలా సహకరించింది. ప్రస్తుత ఎన్నికల్లో రెండు పార్టీలు ఒంటరిగా పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఒడిశాలో పర్యటించారు. ఈ సందర్భంగా.. పూరీలోని ప్రసిద్ధ జగన్నాథ ఆలయంలో ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రధాని మోడీ ట్వీట్ చేస్తూ.. 'పూరీలో మహాప్రభు జగన్నాథుడిని ప్రార్థించాను. ఆయన ఆశీర్వాదం ఎల్లప్పుడూ మాపై ఉండాలి మమ్మల్ని పురోగతి కొత్త శిఖరాలకు తీసుకువెళ్లాలని' తెలిపారు. పూజలు నిర్వహించిన తర్వాత.. మార్చికోట్ చౌక్ నుండి పూరీలోని మెడికల్ స్క్వేర్ వరకు రెండు కిలోమీటర్ల రోడ్ షోలో పాల్గొన్నారు. బీజేపీ పూరీ లోక్‌సభ అభ్యర్థి సంబిత్ పాత్రతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. రత్న భాండార్ తాళాలు మిస్ కావడంపై అధికార బీజేడీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 25 ఏళ్లుగా బిజూ జనతా దళ్ ప్రభుత్వం ఉన్నా రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని విమర్శించారు. బీజేడీ హయాంలో పూరీలో ఉన్న జగన్నాథ ఆలయం కూడా సురక్షితం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడ్డాక అన్ని సమస్యలకూ పరిష్కారం దొరుకుతుందని వెల్లడించారు. గత పదేళ్లలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందిందో దేశ ప్రజలంతా చూశారన్నారు. 21వ శతాబ్దపు ఒడిశా అభివృద్ధిలో వేగం కావాలని, అది కేవలం బీజేపీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గత 10 రోజుల్లో ప్రధాని మోదీ ఒడిశాలో పర్యటించడం ఇది రెండోసారి. ఒడిశాలో ఎన్నికల ముందు బీజేపీ, బీజేడీ పొత్తు పెట్టుకున్నాయి. ఆ తర్వాత విఫలమవడంతో ఆ పార్టీల మధ్య పోరు మరింత ముదిరింది. 2009లో తమ భాగస్వామ్యాన్ని ముగించడానికి ముందు బీజేపీ-బీజేడీ తొమ్మిదేళ్ల పాటు ఒడిశాను పొత్తుతో పాలించాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588